విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
శుక్రవారం 21, నవంబరు 2025

దుగ్గేరు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ అనుమతులు రద్దు చేయాలి

మంత్రి అనుమతులు రద్దు చేస్తున్నట్లు స్పష్టంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలోని దుగ్గేరు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబరు 22వ తేదీన ఆదివాసి గిరిజన సంఘం, ఏపీ రైతు సంఘం, కౌలు రైతుల సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 22వ తేదీన దుగ్గేరు లో జరిగే సమావేశానికి హజరు కావాలని కోరుతూ గ్రామాల్లో సంఘాల నాయకులు ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లి గంగునాయుడు గారు మాట్లాడుతూ దుగ్గేరు పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ కు జీవో నెంబర్ 84 ఇచ్చి అనుమతులు ఇచ్చారని ఈ పవర్ ప్లాంట్ కు అవసరమైన నీటిని వెంగళరావు ప్రాజెక్టు తాటపల్లి ప్రాజెక్టు నుండి 24 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని తరలించడానికి అనుమతులు ఇచ్చారని అన్నారు 25 వేల కోట్లతో 2000 మెగావాట్లు తయారు చేసే పవర్ ప్లాంట్ దుగ్గేరు ప్రాంతంలో నిర్మాణం చేస్తే ఈ ప్రాంతంలో పనసభద్ర పంచాయతీలో ఉన్న గ్రామాలన్నీ బయటకు తరలించాలని గిరిజన గ్రామాల్లో ఏదైనా ప్రాజెక్టు నిర్మాణం చేస్తే పీసా చట్టం ప్రకారం, షెడ్యూల్ చట్టం ప్రకారం గ్రామసభల ఆమోదం తీసుకోవాలని కనీస అభిప్రాయాలు కూడా తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా దుగ్గేరు హైడ్రో పవర్ ప్లాంట్ అనుమతులు ఇవ్వడం దుర్మార్గమని అన్నారు , దుగ్గేరు పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్లాంట్ నిర్మాణం చేస్తే ఇటు గిరిజనలు బతుకులను నాశనం అవ్వడమే కాకుండా అటు వెంగళ రాయి సాగర్ ప్రాజెక్టు తోటపల్లి ప్రాజెక్టుల పరిధిలో ఉన్న దిగువ ఆయికట్టు రైతులు యొక్క ప్రయోజనాల దెబ్బతింటాయని ఈ ప్రాజెక్టు దిగువున ఉన్న భూములు ఎడారిగా మారే పరిస్థితి ఉంటుందని ఇప్పటికే రెండు ప్రాజెక్టుల చివరి ఆయికట్టు భూములకు సక్రమంగా మీరు అందడం లేదని అన్నారు మోడీ ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు దాసోహం అంటుంటే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా హైడ్రో పవర్ ప్లాంట్ల పేరుతో గిరిజన ప్రాంతం మొత్తాన్ని అదానీ, అంబానీ కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పచెబుతున్నారని, స్థానిక గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దృష్టికి కొంత మంది తీసుకువస్తే, ప్రజా అభిప్రాయం మేరకు ముందుకూ వెళతామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు అని ఇది సరైనది కాదని, మీరు ఏ ప్రజా అభిప్రాయంతో జి ఓ నంబర్ 84 ను అనుమతులకు ఇచ్చారని ఏ ప్రజాభిప్రాయంతో వెంగళరావు సాగర్ ప్రాజెక్టు , తోటపల్లి ప్రాజెక్టు నీరు చింత గ్రీన్ ఎనర్జీ కంపెనీకి వాడుకోవడానికి అనుమతులు ఇచ్చారని సంధ్యారాణిని ప్రశ్నించారు మంత్రి ప్లాంట్ అనుమతులు రద్దు చేస్తున్నట్లు స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు దుగ్గేరు పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ కు వ్యతిరేకంగా గిరిజనులు, రైతులు కలిసికట్టుగా ఉద్యమించాలని అటువంటి పోరాటానికి నాంది పలకడానికి నవంబర్ 22వ తేదీన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి ప్రజలందరూ హాజరుకావాలని కోరారు ఎర్ర సామంతవలస, పనసభద్ర, దుగ్గేరు, మెండంగి, బాగుజోల, ఆలగరువు ,చిలకమెండంగి బండ మెందంగి గ్రామాల్లో ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎన్వై నాయుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు గిరిజన సంఘం నాయకులు కొండ గొర్రె ఆనందు, సిదరపు పాపారావు, కొండటామర మాలతీ, సీదరపు పోలయ్య, కొండతామర సన్యాసి,కొండటామర రాజయ్య పాల్గొన్నారు.

3న ఎపిఎన్జీజీఓ పార్వతీపురం తాలూకా యూనిట్ ఎన్నికలు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం తాలూకా యూనిట్ ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ మరియు గెజిటెడ్ అధికారుల సంఘం ఎన్నికలు డిసెంబరు 3న జరగనున్నాయని ఎన్నికల అధికారి ఆర్. ఈశ్వరరావు (పాలకొండ), అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ ఎస్.ఎస్ ప్రకాష రావు (కురుపాం), సుమారు 1500 మంది ఉద్యోగులు సభ్యులుగా ఉన్న ఈ యూనిట్ 17పోస్టులకు ప్రెసిడెంట్, సెక్రెటరీ, కోశాధికారి, అసోసియేట్ ప్రెసిడెంట్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, మహిళా వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రెటరీతో కలిపి మొత్తం 17 పోస్టులకు గాను ఈనెల 26వ తేదీ ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ అంతా పార్వతీపురం ఎపిఎన్జీజిఓ హెూం నందు జరుగునని కావున పార్వతీపురం తాలూకా యూనిట్‌లో గల పార్వతీపురం రూరల్, టౌన్, కొమరాడ, సీతానగరం, బలిజిపేట మండలాల్లో గల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ మెంబర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పార్కులను మరింత అందంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పట్టణంలోని పార్కులను మరింత అందంగా తీర్చిదిద్ది, ప్రజలకు అందుబాటులోకి తేవాలని కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి మునిసిపల్ అధికారులను ఆదేశించారు. నర్సిపురం చెరువు, చర్చి వీధితో పాటు పలు ప్రాంతాల్లోని పార్కులను కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరవాసులకు శుభ్రమైన, పచ్చని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా పార్కులు ఉండాలని అన్నారు. నగరంలోని అన్ని పార్కులు మరింత అందంగా కనిపించా లని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. కొత్త రకాల పూల మొక్కలు, నీడనిచ్చే చెట్లను వేసేలా ప్రణాళికలు చేయాలని అన్నారు. పార్కుల్లో వాకింగ్ ట్రాక్‌లు, బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు. పిల్లల ఆట వస్తువులు ఉండాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, మునిసిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ గజరాజుల అలజడి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలో మళ్లీ ఏనుగుల గుంపు ప్రవేశించి అలజడి సృష్టించింది. ఒకవైపు రైతాంగం వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన ఈ తరుణంలో, గజరాజుల గుంపు ప్రవేశించడం ఒక దశలో అన్నదాతలు భయాందోళనకు గురవుతున్నారు. ముమ్మరంగా వరి కోతలు జరుగుతున్న వేళ ఏనుగులు ఏ పంట పొలాల్లో చేరి పంటను నాశనం చేస్తాయో అన్న ఆందోళన నెలకొంటే మరోవైపు ధాన్యం బస్తాలు ఇప్పటికే కళ్ళల్లో రైతులు ప్రభుత్వానికి విక్రయించేందుకు సిద్ధంగా ఉంచుకున్నారు. ఈ పరిస్థితుల్లో ఏనుగుల సంచారం ఎటు నుంచి ఎటు వెళ్తుందో ఎవరి పంటలు నాశనం చేస్తాయో ఎవరు ధాన్యం బస్తాలు చల్లా చదరవుతాయి అన్న ఆందోళన రైతుల్లో నెలకొంది. మండలంలోని కృష్ణ పల్లి ,బండి దొర వలస, చినమరికి పరిసర ప్రాంతాల్లో గురువారం గజరాజుల గుంపు సంచరిస్తూ ప్రజల కంటపడింది. విషయం తెలుసుకున్న ఎలిఫెంట్ ట్రాకర్స్ బృందం వాటిని దారి మళ్లించే పనిలో ఉండగా అవి వాటి ప్రయాణాన్ని ముందుకు సాగిస్తున్నాయి. సాయంత్రానికి గజరాజులని చినమరికి గ్రామ సమీపంలో ఉన్న చెరువులో శ్వేద దీరుతున్నట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ధాన్యం కోసం రైతులు ఆత్రుత పడి సమీపంలోని కళ్ళల్లోకి పంట పొలాల్లోకి ఒంటరిగా వెళ్లొద్దని ఇప్పటికే గజరాజుల సంచార గ్రామాల్లో హెచ్చరికలు జారీ చేశారు.

ఎన్‌కౌంటర్‌ల నేపథ్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర-కురుపాం : అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఇటీవల పోలీసులకు- మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పులలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా మృతి చెందిన నేపథ్యంలో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి ఆదేశాలు మేరకు కురుపాం ఎస్ఐ నారాయణరావు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఎక్కడ ఎటువంటి అవాంచనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు. కురుపాంలో జరిగిన వారంతపు సంతలో డ్రోన్ ద్వారా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐలు సాయికుమార్, కిరీటి, సత్తిబాబు, కానిస్టేబుల్ గిరి, హెూమ్ గార్డ్ పాపారావు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు...

విశాలాంధ్ర-సాలూరు : వారం రోజులు పాటు సాలూరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి టి.రాధా దేవి ఆధ్వర్యంలో కొనసాగిన గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిసాయి. వారోత్సవాల సమయంలో నిర్వహించిన కబడ్డీ, చిత్రలేఖనం, దేశభక్తి గేయాలు, పద్యాల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి అప్పలనాయుడు, వేదసమాజం సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.నాగేశ్వరరావులు బహుమతి ప్రదానోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాల ప్రాముఖ్యత, పుస్తక పఠన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలన్నారు. పుస్తక పఠనం పై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులందరు గ్రంథాలయాలని వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. శాఖా గ్రంథాలయ అధికారి రాధాదేవి మాట్లాడుతూ పుస్తకపఠనంపై ఆసక్తి కనబరచడమే గ్రంథాలయ వారోత్సవాల ముఖ్య లక్ష్యమని తెలిపారు. సమయం దొరికినప్పుడల్లా ఎక్కువసేపు గ్రంథాలయాల్లో గడపడం ఎంతో ఉపయోగకరమనే విషయాన్ని విద్యార్థులు యువకులు గుర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ అప్పారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 30లోగా అక్రిడేషన్ల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి: డిపిఆర్ఓ

విశాలాంధ్ర-పార్వతీపురం : 2026 - 27లో కొత్తగా మంజూరుచేయబోయే అక్రిడేషన్లు కొరకు జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తమ వ్యక్తిగత రిజిస్ట్రేషన్లు చేసుకోవాల్సి ఉందని, ఈనెల 30లోగా నమోదు చేసుకోవాలని డిపిఆర్ఓ ఒక ప్రకటనలు తెలిపారు. ఇందుకోసం mediarelations.ap.gov.in/media వెబ్ సైట్‌లోని రిజిస్ట్రేషన్ లోకి వెళ్లి తమ వ్యక్తిగత వివరాలను నింపడం ద్వారా వ్యక్తిగత రిజిస్ట్రేషన్ పూర్తవుతుందన్నారు. ఆతదుపరి మీడియాకు సంబంధించి ఆర్గనైజేషన్, అనుభవం తదితర పూర్తి వివరాలను నింపాల్సి ఉంటుందన్నారు. ఈప్రక్రియ అంతా ఈనెల 30లోగా పూర్తిచేసుకోవలసిఉందన్నారు. కావున మీడియా ప్రతినిధులు దీన్ని గమనించి త్వరగా రిజిస్ట్రేషన్ చేసుకొని, కొత్త అక్రిడేషన్ కొరకు దరఖాస్తులు నింపి కార్యాలయానికి సమర్పించాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి తెలిపారు.

మన్యంలో పేజ్-3 భూముల రీసర్వేను డిప్యూటీ డైరెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర- సీతంపేట: మండలం కడగండి పంచాయతీ గజిలి గ్రామంలో గురువారం ఫేజ్ 3 భూములు రీ సర్వే ద్వారా చేపడుతున్న నేపథ్యంలో మంగళగిరి నుండి వచ్చిన సర్వే ల్యాండ్స్ డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్, టి. శ్రీనివాసులు రెడ్డి పరిశీలించారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో భూతగాదాలు లేకుండా, గ్రామాల్లో రైతులకు గ్రామ సభలు పెట్టి రీ సర్వేను సక్రమంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఈ రీ సర్వే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని భూ యజమానుల రికార్డ్స్ సక్రమంగా పరిశీలించి న్యాయబద్ధంగా పేజ్ 3 భూములు రీ సర్వే పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీతంపేట రిసర్వే డిప్యూటీ తాసిల్దార్ శ్రీవిద్య, పార్వతీపురం డిఎస్ఎల్‌వో పి. లక్ష్మణరావు, రెవెన్యూ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

600 లీటర్లు బెల్లం ఊటలు ధ్వంసం

విశాలాంధ్ర-సీతంపేట : మండలం ఎగువ దార్బ గ్రామంలో గురువారం సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ వై.అమ్మనరావు తమ పోలీస్ బృందంతో తనిఖీలు చేపడుతున్న నేపథ్యంలో నాటు సారా తయారీ కోసం సిద్ధం చేసిన 600 లీటర్లు బెల్లం ఊటలు కొండల్లో కనబడడంతో ధ్వంసం చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఏజెన్సీలో నాటు సారా, మరియు గంజాయి తయారుచేసిన అమ్మకాలు జరిపిన క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

సవరణ

జనసేన నాయకుడి కారు ఢీకొని అయ్యప్ప దీక్షాదారుడు మృతి

విశాలాంధ్ర-కురుపాం : బుధవారం ప్రచురితమైన 'కారు ఢీకొని జనసేన నాయకుడు మృతి' అనే వార్త పొరపాటున తప్పుగా ప్రచురితమైనందుకు చింతిస్తున్నాం. బుధవారం వేకువజామున కురుపాం నుంచి గుమ్మలక్ష్మీపురం మండలం గునద వెళుతున్న జనసేన నాయకుడు, ఎస్టీ కమీషన్ డైరెక్టర్ కద్రక మల్లేశ్వరరావు కారు ఢీకొనడంతో గౌడు హరిప్రసాద్ అనే అయ్యప్పస్వామి దీక్షాదారుడు అక్కడికక్కడే మృతిచెందారు.

పింపాలగుడ పాఠశాలను ఎంఈఓ-2 సందర్శన

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలోని పింపుల్గుడ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి 2 గెన్ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని చెప్పారు. మరింత విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని చెప్పారు. అనంతరం గ్రామస్తులు పాఠశాల భవనం, మరుగుదొడ్లు నిర్మించాలని మండల విద్యాశాఖ అధికారి కు విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన సమస్యలన్నీ పరిష్క రించేందుకు నా వంతు కృషిచేసి పై అధికారులు తెలియపరుస్తానని హామీ ఇచ్చారు.

తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలి

సిపిఐ మండల కార్యదర్శి సింహంచలం

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి కె. సింహాచలం డిమాండ్ చేశారు. మండలంలోని సాగర పంచాయితీ బలియాగుడా గ్రామంలో గురువారం ఆయన సందర్శించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటి సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. త్రాగునీటి సౌకర్యం కల్పించిగ్రామస్తుల దాహర్తిని తీర్చాలని డిమాండ్ చేశారు. గ్రామంలో డ్రైనేజీలు లేకపోవడంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల వర్షాల వల్ల కొండ వాగుల నుంచి ఉధృతంగా వరద నీరు ప్రవహిస్తుండడం వల్ల అనేక ఇబ్బందులు గ్రామస్తులు పడుతున్నారని చెప్పారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించి డ్రైనేజీలు నిర్మాణాలు తక్షణమే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏలు ఆందోళన

విశాలాంధ్ర-హుకుంపేట : గ్రామ సేవకుల సమస్యలు పరిష్కారం కోరుతూ విఆర్ఎలు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సిఐటియు అనుబంధ గ్రామ సేవకుల సంఘం జిల్లా కమిటీ పిలుపు మేరకు ఈ ధర్నా కార్యక్ర మం నిర్వహించడం జరిగిందని ఆ సంఘ మండల అధ్యక్ష, గౌరఆధ్య క్షులు తలారి రాంబాబు, ఎం మోహ న్ తెలిపారు. గురువారం జరిగిన కార్యక్రమానికి సిపి ఎం,ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శులు టి క్రిష్ణరావు, వి లక్ష్మణ్ రావు పాల్గొనీ మద్దతు తెలియజే శారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామసేవ కుల జాబ్ చార్ట్ పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు అన్నారు.విఆర్ఎలు చాలీ చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని వారు న్నారు. పేస్కేలు అమలుచేసి తక్షణ మే వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.అర్హతలు ఉన్న విఆర్ఎలకు విఆర్వోలు, రికార్డు అసిస్టెంట్లు,అటెండర్, నైట్ వాచ్మెన్ లు గా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఇతర విధులకు వారిని అధికారులు పంపించడం మినహిం చాలని వారు డిమాండ్ చేశారు. గ్రామసేవ కుల న్యాయ బద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేయడం తప్పదని వారు హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన మెమోరణం తహసి ల్దార్‌కు అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్ఎల సంఘ నాయకులు కే స్వరూప, జె శివ, కె వరూధిని, ఎస్ లక్ష్మీ, ఆర్ ధనలక్ష్మి, ఎస్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

24న కామ్రేడ్ మాకిరెడ్డి రామనాయుడు సంతాప సభ

సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

విశాలాంధ్ర-కొయ్యూరు : అనకాపల్లి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు సంతాప సభ ఈ నెల 24న గొలుగొండ మండలం చోద్యం లో నిర్వహించను నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తెలిపారు. చోద్యం గ్రామంలో నిర్వహించే సంతాప సభకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె వి సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సంతా ప సభకు అల్లూరి జిల్లాలో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శులు శాఖా కార్యదర్శులు పార్టీ నాయకులు కార్యకర్తలు అన్ని సంఘాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై రాము నాయుడు సంతాప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

స్పాట్ అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 -26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రథమ సంవత్సర ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. గురువారం అన్న మాట్లాడుతూ ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ను తీసుకొని ఈ నెల 22వ తేదీలోపు కళాశాలలో హాజరై స్పాట్ అడ్మిషన్లు పొందాలని అన్నారు. బీకాం, బీఎస్సీ (జువాలజీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, గ్రూపులలో మాత్రమే సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు ఈ మొబైల్ 9493801827, 8500406280. నంబర్లలో సంప్రదించాలని ఆమె సూచించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సుస్థిరాభివృద్ధి సాధ్యం : ఎంపీడీవో

విశాలాంధ్ర-కొయ్యూరు : గ్రామ పంచాయితీల్లో పరిసరాల పరిశుభ్రత తోనే పచ్చని పంచాయితీలను తయారు చేసుకోవాలని ఆ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జీవిడి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో బాబురావు లు అన్నారు. కొయ్యూరు మండలంలోని అన్నీ గ్రామ పంచాయితీల కార్యదర్శులు (విఓఏ) లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామాల్లో ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పై ఒక్క రోజు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుస్థిరాభివృది లక్ష్య సాధనకు కీలకమైన పరిశుభ్రత పచ్చధనం, పంచాయితీ ల సాధన దిశగా డ్వాక్రా మహిళలు మరియు విఓ ఏ నిర్వహించాల్సిన వాటిపై ఎంపీడీవో, ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో రాంబాబు కే టి నాయుడుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా చెత్త తాయారు దశ నుండి సంపద పొందడానికి ప్రతి దశలోనూ కీలకంగా ఉండే తడి - పొడి చెత్తగా వేరుచేయడం దానిని తిరిగి స్వచ్ఛ రాయబారి/క్లాప్ మిత్రాలకి అందజేయటం జరగాలని తద్వారా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగు పడి ప్రజారోగ్యం బాగుండేలా ఈ సమావేశంలో ఎంపీడీవో తెలియజేసారు. అనంతరం ముఖ్య శిక్షకులు బాబురావు మరియు కె టి నాయుడు శిక్షనార్థులను ఉద్దేశించి పలు కీలక అంశాలను తెలియజేసారు.

దాడి చేసి, బంగారం చోరీకి యత్నించిన వ్యక్తి

రెండేళ్లు జైలు శిక్ష

విశాలాంధ్ర -హుకుంపేట: మండలంలోని శోభకోట గ్రామంలో లకే రవణమ్మ అనే వృద్ధురాలి పై దాడి చేసి ఇంటికి ఎత్తుకొని వెళ్లి బంగారం దొంగిలించి, తలపై గాయ పరిచిన ముద్దాయి కాకరి బొంజు బాబుకు ప్రథమ శ్రేణి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు బుధవారం రెండేళ్ల జైలు శిక్షతోపాటు రూ 2000 జరి మాణం విధించినట్లు స్థానిక సీఐ సన్యాసినాయుడు తెలిపారు.

తెరుచుకోనున్న ఉప కారాగారం

స్థానిక ఉపకారాగారాన్ని జిల్లా సబ్ జైలర్ అధికారి వెంకటరమణ పరిశీలన

విశాలాంధ్ర-చింతపల్లి : సుమారు 20 ఏళ్ల క్రితం మూసివేసిన చింతపల్లి ఉపకారాగారం (సబ్ జైలు) త్వరలో తెరుచుకోనుందని జిల్లా సబ్ జైల్ అధికారి జీ వెంకటరమణ అన్నారు. స్థానిక ఉపకారాగారాన్ని గురువారం ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన 2005 సంవత్సరంలో చింతపల్లి ఉపకారాగారాన్ని మూసివేశారని, అప్పటి నుంచి చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరాలు చేసే ముద్దాయిలను నర్సీపట్నం, విశాఖ లోని అడవివరం జైళ్లకు తరలిస్తున్నారన్నారు. ప్రతి నెల తనిఖీల్లో భాగంగా స్థానిక ఉపకారాగారాన్ని సందర్శించి ఇక్కడ భౌగోళిక పరిస్థితులు, సెక్యూరిటీ తదితర విషయాలు అధ్యయనం చేశామన్నారు. నివేదికను తయారు చేసి ఉన్నత అధికారులకు పంపిస్తామన్నారు. సబ్ జైలర్ రాజు, వర్తకసంఘం నాయకుడు, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెదిరెడ్ల బేతాళుడు, నాగు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా కాఫీ క్రయ విక్రయాలు జరిపితే చట్టరీత్యా చర్యలు

విశాలాంధ్ర పాడేరు : కాఫీ ఉత్పత్తుల క్రయవిక్రయాలపై సరతులు విధించడమైనదని కాఫీ ఉత్పత్తులు క్రయవిక్రయాలు చేసే ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని సంబంధిత అధికారుల నుండి అనుమతి పత్రం (లైసెన్స్) ఉంది క్రయావిక్రయాలు జరపాలని అల్లూరి జిల్లా కాఫీ బోర్డు ఏడి ఎల్ బుజ్జయ్య, పి హెచ్ ఓ రాజశేఖరాం, డిహెచ్ఓ బాలకారన అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్, వారి ఆదేశాల మేరకు కాఫీ బెర్రీ బోరార్ కీటకము ప్రభావితమైన ప్రాంతాలైన అరకువేలి, దుంబ్రి గూడ, అనంతగిరి మండలంలోగల కాఫీ కోనుగోలుదారులు (కాఫీ పండ్లు, కాఫి పార్చిమెంట్, చెర్రికాఫీ) ఎఫ్‌పిఒ, ఎన్‌జీఒ కాఫీ వ్యాపారస్తులు ఈ సంవత్సరం (2025-26) నుండి పైన కాఫీ ఉత్పత్తుల క్రయ విక్రయాలపై షరతులు విధించడమైనదిని, కాఫీ ఉత్పత్తులు క్రయవిక్రమాలు చేసే ప్రతి ఒక్కరు ధరఖాస్తు చేసుకోని సంబంధిత అదికారుల నుండి అనుమతి పత్రం (లైసెన్స్) పొంది క్రయ విక్రయాలు జరపాలన్నారు.లైసెన్స్ లేకుండా క్రయ విక్రయాలు జరిపితే చట్టరిత్యా చర్యలు తీసుకొన బడున్నారు.

మూడు కేజీల లిక్విడ్ గంజాయితో ముగ్గురు అరెస్ట్

లిక్విడ్ గంజాయితో పాటు నాలుగు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర-చింతపల్లి : మూడు కేజీల లిక్విడ్ గంజాయితో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై వి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన అందించిన వివరాల ప్రకారం పక్కా సమాచారంతో చౌడుపల్లి సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వస్తున్న ముగ్గురు వ్యక్తులను అనుమానించి తనిఖీ చేయగా మూడు కేజీల లిక్విడ్ (యాష్ ఆయిల్) గంజాయి కలిగి ఉండడం గమనించడం జరిగిందని, వారు ముగ్గురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు వారి నుండి మూడు కేజీల లిక్విడ్ గంజాయి తో పాటు నాలుగు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీన పరచుకోవడం జరిగిందని, ముద్దాయిల నుంచి స్వాధీనం చేసుకున్న లిక్విడ్ గంజాయిని స్థానిక వీఆర్వో ఎస్ వి రమణమ్మ, ఆ పంచాయతీ వార్డు సభ్యుడు కోరారు కరుణానిధి ల సమక్షంలో తూనిక వేసి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

గ్రంథాలయాలను ఆశ్రయించండి... పరిజ్ఞానాన్ని పొందండి...

మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్..

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : గ్రంథాలయాలకు ప్రతి ఒక్కరు ఆశ్రయించి మంచి పరిజ్ఞానాన్ని పొందాలని మండల అభివృద్ధి శాఖ అధికారి ప్రేమ్ సాగర్ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ శాఖ అధికారిని సునీత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ముగింపు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే గ్రంథాలయాలకు వెళ్లి మంచి పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థులు మానసిక వికాసాన్ని, మంచి పరిజ్ఞానాన్ని పొంది ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉందని చెప్పారు. కావలసిన పుస్తకాల కోసం గ్రంథాలయాన్ని సందర్శిస్తే అనేక అమూల్యమైన పుస్తకాలు తారసపడతాయని అవి చదవడం ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకు వచ్చిన వాళ్ళు అవుతారని అన్నారు. ప్రపంచ మేధావులు అందరూ కూడా గ్రంథాలయాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగారని గుర్తు చేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సివి రామన్ వంటి గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు చదవడం ద్వారా మనం స్ఫూర్తిని పొంది ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల సిబ్బంది, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన పోలవరం నిర్వాసితులు

విశాలాంధ్ర కూనవరం. సాంకేతిక కారణాలతో పరిహారానికి నోచుకోని నిర్వాసిత కుటుంబాలు తెలుగుదేశం అరకు పార్లమెంటు ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జల వనరులశాక మంత్రి నిమ్మల రామానాయుడుని బుధవారం కలిసి సమస్యలు వివరించారు. పంద్రాజ్ పల్లి గ్రామంలో 58 పిడిఎఫ్ కుటుంబాలు 41.5 కాంటూరు లో లేకపోవడంతో పరిహారానికి నోచుకోలేదని, కొండరాజుపేటలో 8 కుటుంబాలు కొత్తూరులో కలపడం వల్ల, పరిహారం రాలేదని, కరకగూడెం గ్రామంలో కూడా ఇదే సమస్య ఉందని ఈ సాంకేతి సమస్యలు సవరించి నిర్వాసితులకు పరిహారం అందేలా చూడాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ నోపా వెంకన్న బాబు, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, కరక సాంబు రమేష్, కన్నయ్య రాము వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో చెరకు పంటపై మద్దతుధర ప్రకటించే నాథుడే లేరా?

- అధికారుల లెక్కల్లో ఈపంట ఉందా అన్నది సందేహమే....
- చెరకు మద్దతు ధరను, కొనుగోలు కేంద్రాలపై అధికారులు దృష్టి సారించాలి
- చెరకు రైతులు విజ్ఞప్తి

విశాలాంధ్ర-సీతానగరం/పార్వతీపురం : ఒకప్పుడు చెరుకు పంటఅంటే సీతానగరం, బొబ్బిలి చాలాప్రాముఖ్యత కలిగిన ప్రాముఖ్యతగా కలిగిన ప్రాంతాలుగా పిలవబడేవి. ఇక్కడ చెరకు పంట అధికదిగుబడిరావడమేగాక రికవరీ కూడా బాగావచ్చి మద్దతుధర ప్రకటనలో రైతుకు ఎంతో సహాయపడేది. గత 25నుండి 30ఏళ్ల వ్యవధిలో బొబ్బిలి, సీతానగరం, అప్పయ్యపేటలలో ఉండే మూడు చక్కెరకర్మాగారాలు పూర్తిగా మూతపడ్డాయి. గతనాలుగేళ్లుగా ఈప్రాంతంలో ఉండే చెరకుపంటను సంకిలిలో ఉన్న ప్యారీ చక్కెరకర్మాగారం కొనుగోలు చేస్తుంది. జిల్లాలోని సీతానగరం, బలిజపేట, మక్కువ, సాలూరు, పాచిపెంట, కొమరాడ, జిఎంవలస,వీరఘట్టం, పాలకొండమండలాల్లో చెరకు పంటను రైతాంగం కొనసాగిస్తున్నారు. సీతానగరం మండలంలోని 30వేల నుండి 40వేలటన్నుల చెరకు పంటను పండిస్తున్నారు. గతంలో ఈప్రాంతంలో వరిపంటకంటే చెరకు పంటకే అధిక ప్రాధాన్యతను ఇచ్చేవారు. దానిని అప్పట్లో వాణిజ్య పంటకంటే ప్రధాన ఆహారపంటగా భావించేవారు. అప్పట్లో ఈ ప్రాంతంలో చెరకుపంటకు పెద్దఎత్తున కర్మాగారాలు రాయితీలు ఇవ్వడమేగాక చెరకు విత్తనాలను కూడా ఈప్రాంతంలోని కర్మాకారాలు అందజేసేవి. రైతులకు బ్యాంకులుకూడా పెద్దఎత్తున రుణాలు కూడా చెరకు పంటపైఅందజేసేవి. చెరకు రైతులకు రాయితీలతో పాటు చెరకుపంటను తరలించే బళ్ళును కూడా కర్మగారాలే ఇస్తుండేవి. అటువంటి చెరక పంటకు ప్రసిద్ధిగాంచిన ఈమండలాల్లో నేడు దానిని పర్యవేక్షించే నాథుడే లేడు కదా అటువంటి చెరకు పంటను నేడు పర్యవేక్షించే నాథుడే లేకపోవడం గమనార్హం. అధికారుల రికార్డులో జరగపంట ఉందాఅని కూడా సందేహం తలెత్తుతుంది. ప్రస్తుతం చెరకు కటింగ్ కు సిద్ధముగా ఉంది. ఈఏడాది దీనిపై ఇంతవరకు కర్మాగార యాజమాన్యంగాని, జిల్లా అధికారులు గానీ మద్దతు ధరపై, చెరకు తూనికకేంద్రాలపై, చెరకు పంటను తరలించే విధానాలపై ఎటువంటి ప్రకటనలు చేయకపోవడం ఆశ్చర్యంగా ఉంది. జిల్లాలో ప్రధాన వాణిజ్య పంటల్లో దీనిని ఒకటిగా చెప్పవచ్చు..అటువంటి చెరకు పంటను తరలించే విధానాలపై ఇప్పటికైనా అధికారులు స్పష్టమైన ప్రకటన చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వారంతా కోరుతున్నారు. మద్దతు ధర ప్రకటించడంతోపాటు కొనుగోలు కేంద్రాలు ప్రకటించాలని వారంతా డిమాండ్ చేస్తున్నారు. జిల్లా అధికారులు, సంకిలి ప్యారీ చక్కెర కర్మాగారం యాజమాన్యం తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాలని చెరకు రైతులు, రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

కిటకిటలాడిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయం గురువారం భక్తులతో కిటకిట లాడింది.చలిని కూడా లెక్క చేయక ముడుపుల పూజలకు వేకువజామునుండే తరలివచ్చిన భక్తులతో ఆలయం సందడిగా కనిపించింది. కార్తీకమాసం చివరి రోజు కావడంతో భక్తుల తాకిడి గణనీయంగా పెరిగింది. పాత భక్తులతో పాటు కొత్తగాభక్తులు ముడుపులను కట్టినట్లు అర్చకులు తెలిపారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతిగురువారం నిర్వహిస్తున్న ముడుపులపూజలకు అనూహ్యస్పందన లభిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పీసపాటిశ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, టీటీడీ పారాయణకర్త కె.శ్రీనివాసరావులు తెలిపారు. గురువారం పాతభక్తులతో పాటు కొత్తగా భక్తులు ఎక్కువమంది ముడుపులు కట్టినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు తెలిపారు. ముడుపులు పూజలకు దూర ప్రాంతాల నుండి ఎక్కువ మంది వస్తున్నట్లు ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు తెలిపారు. ఉదయం నుండి రాత్రి భక్తులు ముడుపుల పూజలను నిర్వహించడంతో పాటు భక్తులుతెచ్చిన వివిధ రకాల పూలదండలు,పూలు స్వామివారికి పెద్ద ఎత్తున అలంకరించిన తీరు అందరిని ఆకట్టుకుంది. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలో జరుగుతున్న ముడుపుల పూజలకు పాతభక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుంచి కొత్త భక్తులు రాకతో అనూహ్య స్పందన వస్తుందని తోటి భక్తులు తెలిపారు. ముడుపులు పూజలకు వస్తున్న భక్తులు నిర్మలమైన మనస్సుతో పూజలు చేస్తూ 27సార్లు ఆలయంచుట్టూ మంత్రాల ఉచ్చరిస్తూ ప్రదక్షిణలను పూర్తిచేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలి వెళ్తున్నారు. ఈపూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త దంపతులు చెలికాని వెంకట గోపాలకృష్ణస్వామి, భారతిలతోపాటు భక్తజనం పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరలివెళ్లారు. ఈకార్యక్రమంలోప్రధానఅర్చకులతో పాటు కె.మురారి,పవన్ కళ్యాణ్ ఆచార్యులు, విహారి, ప్రసాద్,మనోజ్, శ్రీకర్ ఆచార్యులు తదితర అర్చకులు పాల్గొని భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముడుపులు పూజల్లో పాల్గొంటున్న భక్తులు కార్తీక మాసం చివరి రోజు కావడంతోస్థానిక సువర్ణముఖినదికి వెళ్ళి నదీ స్నానాలు చేయాలని, ఇక్కడ ఒక్కసారైనా నదీ స్నానం చేస్తే మంచి జరుగుతుందిని అర్చకులు శ్రీనివాసాచార్యులు రామానుజాచార్యులు తెలిపారు. ఇదిలా ఉండగా నేడు శుక్రవారం నాడు కార్తీక మాసం ముగింపువలన పోలపాడ్యమి సందర్భంగా ఆలయప్రాంగణంలో భక్తులు వనమహోత్సవ కార్యక్రమాన్నీ, అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు భక్తులు తెలిపారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచితం కావడంతో పెద్దఎత్తున భక్తజనం ఆలయాలకు, నదిస్నానాలకు తరలివస్తున్నారు. భక్తులురద్దీదృష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్, ఏఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

ఢిల్లీ రైతాంగ పోరాట స్ఫూర్తితో రైతు ఉద్యమాలు నిర్మిద్దాం

నవంబర్ 26న జరుగు ర్యాలీ, కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయండి
సంయుక్త కిషాన్ మోర్చా పిలుపు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం సుందరయ్య భవనంలో గురువారం అఖిల భారత కిషాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో రైతు, కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పి. శ్రీనునాయుడు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిషాన్ మోర్చా జిల్లా కన్వీనర్ బంటు దాసు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతాంగం చేపట్టిన వీరోచిత పోరాటం జరిగి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 26న దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన చేపడుతున్నామని తెలిపారు. అయిదేళ్ల క్రితం రైతాంగ ఉద్యమానికి తలొగ్గి రద్దు చేసిన వ్యవసాయ చట్టాలను మరలా దొడ్డి దారిన అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, ఇలాంటి ప్రయత్నాలకు వ్యతిరేకంగా రైతాంగం కార్మికుల మద్దతుతో మరలా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పారిశ్రామిక అవసరాల పేరుతో వ్యవసాయ భూములను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను మానుకోవాలని, పెంచిన పని గంటలను తగ్గించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల వద్ద ఉన్న దాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రజా సంఘాలపై నిర్బంధం విధించడం సమంజసం కాదని ఈ నిర్బంధ వైఖరిని విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఎఐటీయుసి జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు డి. రమణారావు, కార్యదర్శి బివి రమణ, రైతు కూలీ సంఘం నాయకులు ఎం. భాస్కరరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు పి. సంగం, సిపిఐ రెడ్ స్టార్ పార్టీ నాయకులు టి. జీవ, జి. సూరయ్య, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శి పి. రంజిత్ కుమార్, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కె. సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ఏజన్సీలో 90శాతం పల్లెల్లో కానరాని 'పల్లె వెలుగు'

విశాలాంధ్ర-దేవీపట్నం : ఏజన్సీలో 90శాతం గిరిజన గ్రామాల్లో పల్లె వెలుగు బస్ గురించి గిరిజనులకు తెలియదంటే అతిశయోక్తి కాదు. నేటి ఆధునిక యుగంలో కూడా మండల కేంద్రాలుకు మినహా ఏజన్సీ 11మండలాల లో గిరిజనులకు కొందరికి పల్లె వెలుగు బస్ ఒకటి ఉందంటే నిజమా అనే పరిస్థితి. మండల కేంద్రానికి మినహా మిగిలిన గ్రామాల్లో దీని వల్ల ప్రభుత్వానికి ఆదాయం రాకనో రహదారులు బాగోకనో బస్ లను తిప్పే పరిస్థితి లో ప్రభుత్వం లేదు. ఎప్పుడో వారపు సంత సమయం లో రోడ్డు బాగుంటే ఆ రోజు ఈ బస్ ఆయా రూట్‌లలో తిరుగు తుంది. ఒక్కోసారి దయ దాక్షిణ్యాల మీద ఆధారపడి బస్ వస్తుంది. దీని కోసం కిలోమీటర్లు దూరం నడిచి బస్ వచ్చే ప్రదేశానికి చేరుకుంటారు. ఒక్కోసారి రావచ్చు -రాకపోవచ్చు -చెప్పలేం అన్న చందంగా బస్ లు తిరుగుతాయి. బస్ లు సరిగ్గా తిరగక ప్రజలు ఆటోలను ఆశ్రయించడం పరిపాటిగా మారుతుంది. అలాంటి సమయంలో అధికం జనాలను పరిమితికి మించి ఎక్కుంచుకోవడం వల్ల అనుకోని ప్రమాదం సంభవిస్తే నష్టపోయేది ప్రజలే. నియంత్రణ లేని ఆటో ప్రయాణం ప్రమాదం అని తెలిసిన తప్పని పరిస్థితి. ఒకప్పుడు దేవీపట్నం మండలం లో వయా ఇందుకూరు పేట దాటుకొని చిన్నారి గండి పూడిపల్లి ఉదయం సాయంత్రం చదువుకొనే పిల్లలు కోసం ఆర్ టి సి బస్ ను రెండు పూటల త్రిప్పే వారు. దూరం ప్రాంతం వెళ్లి చదువుకొనే పిల్లలు కోసం ప్రభుత్వం కల్పించే సౌకర్యం ఇదొకటే. ఇప్పుడు రాజమండ్రి -శరభవరం బస్ ఒక్కటే రోజుకు నాలుగు సార్లు తిరుగుతుంది. అదీ మైదాన ప్రాంతానికి ఆనుకొని ఉండటం వలన ఆ బస్ అయినా తిరుగుతుంది లేకపోతే అంతే. దగ్గరగా సంత లపై ఆధార పడ్డ ప్రజలు వాళ్ళ అవసరాలు బట్టి వివిధ వాహనాలను ఆశ్రాయించాల్సిన పరిస్థితి. మారుతున్న కాలం లో కూడా రవాణా కోసం రక రకాల వాటిపై ప్రజలు ఆధారపడాల్సిన దుర్భర స్థితిలో ఉన్నారు. మౌలిక సదుపాయాలు రోడ్డు లు విద్యుత్ రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉంటేనే ఆ ప్రాంతం బాగుంటుంది. ఏజన్సీ ప్రాంతానికి ఆ నాలుగు ఉండకే అభివృద్ధి అందనంత దూరం లో అతిశయోక్తి గాదు. మారుతున్నా పరిస్థితులు బట్టి అవకాశం ఉన్న గ్రామాలు అన్నిటికి బస్ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆటో డ్రైవర్లుసమన్వయంతో మెలగాలి

ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

విశాలాంధ్ర, సీతానగరం:ఆటో డ్రైవర్లంతా సమన్వయంతో మెలగాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో సీతానగరం మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్లు తమకు ఎదురైన సమస్యను ఎమ్మెల్యే విజయచంద్రకు విన్నవించుకున్నారు. సీతానగరం ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ గ్రామంలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద పి.చాకరాపల్లి, ఆజ్జాడ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు ఏర్పాటు చేసుకున్న ఆటో స్టాండ్ వద్ద మాఆటోలను నిలపవద్దని అంటున్నారని, దీనివల్ల మాజీవనాధారం పోతుందన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసుకున్న స్టాండ్ లో మా ఆటోలను కూడా నిలుపుదల చేయడానికి అనుమతి ఇవ్వాలని వారిని కోరినా ఒప్పుకోవడం లేదని, దీనికి మీరే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే విజయచంద్రను సీతానగరం మండలకేంద్ర ఆటో డ్రైవర్లు కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆటో డ్రైవర్ల అంతా సోదర భావంతో ఉండాలని, మీరంతా ఐక్యంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు.దీంతో వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : గ్రామ రెవెన్యూ సహాయకులకు పే స్కేలు డిఏ తో కూడిన జీతం నామినీలను వీఆర్ఏలుగా గుర్తించి ప్రమోషన్లు ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు నాయకులు గొర్లి సన్యాసి డిమాండ్ చేశారు.గురువారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.అనంతరం రత్న కుమారి వినతిపత్రం సమర్పించారు. రెవెన్యూ శాఖ పరిధిలో రైతులకు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా పనిచేస్తున్న వీఆర్ఏలకు గత ఏడు సంవత్సరాల నుండి జీతాలు పెరగలేదు నెలకు కేవలం 11000 రూపాయలు జీతంతో కుటుంబాలు గడవక అవస్థలు పడుతున్నారు పెట్రోలు డీజీలు వంట గ్యాస్ కరెంటు చార్జీలు విద్య వైద్యం నిత్యవసర వస్తువులు ధరలు అనేక రేట్లు పెరిగే తమ కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వ పెద్దలను అధికారులను ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేదని టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వీఆర్ఏలు కష్టాలు తీరుతాయని ఆశించిన 14 నెలలు గడుస్తున్నా నేటికీ సమస్య పరిష్కారం నాకు నోచుకోలేదు కావున గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏలు) న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరారు. మన్యం జిల్లాలో ప్రమోషన్లు, ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్మెన్ కంప్యూటర్ ఆపరేటర్ అధోణ్యతల కల్పించాలని కోరారు .ఈ కార్యక్రమంలోతదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయులు...

విశాలాంధ్ర-పాలకొండ : పాఠశాలకు దుమ్మా కొడుతున్న విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయులు గురువారం వెళ్లి ఆరా తీశారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓని గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు పాఠశాలకు తరచూ సెలవు పెడుతున్నారు విషయాన్ని గుర్తించిన ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఓని గ్రామానికి ప్రధాన ఉపాధ్యాయుడు డి నాగభూషణరావు సంస్కృతిక ఉపాధ్యాయుడు శంకర్రావు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు క్రమం తప్పకుండా పిల్లలను పాఠశాలలకు పంపించాలని సూచించారు.

రోగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం గురువారం చేపట్టారు సత్య సాయి బాబా వారి 100వ జయంతి పురస్కరించుకొని కమిటీ సభ్యులు కర్ర సుధాకర్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టారు వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి పాల్గొన్నారు.

చెట్టుకొమ్మ పడి గిరిజనుడు మృతి

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామానికి చెందిన బండారు రమణ అనే గిరిజనుడు చెట్టుకొమ్మ పడి మరణించాడు. అతడి భార్య చినతల్లి చెప్పిన వివరాల ప్రకారం రమణ కట్టెలు తెచ్చేందుకు అడవికి వెళ్లి చెట్టు నరుకుతుండగా చెట్టు కొమ్మపడి అక్కడిక్కడే మృతి చెందాడని తెలిపారని జడ్డంగి ఏ ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, బాడీని పోస్ట్ మార్ట్ నిమిత్తం అడ్డతీగల తరలించామని తెలిపారు.

సూరంపేట పంచాయితీని సందర్శించిన డిఎల్ పిఓ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని సూరంపేట గ్రామపంచాయతీని గురువారం నాడు డివిజనల్ పంచాయతీ అధికారి ఎం నాగభూషణ రావు సందర్శించారు. గ్రామ పంచాయతీలో స్వచ్ఛభారత్ ప్రోగ్రాంను, చెత్త సంపద కేంద్రాలు సందర్శించారు. పంచాయతీలో చేపట్ట వలసిన కార్యక్రమాలపై చర్చించారు. ప్రధాన రహదారిలో షాపుల యాజమాన్యంతో మాట్లాడి రోడ్డుపై చెత్తా చెదారాన్ని వేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాంబన్నదొర, సెక్రటరీ మురళి, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో ప్రశాంతత : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: వ్యక్తిగత జీవితంలో పని ఒత్తిడి మూలంగా, మానసిక ఆందోళనకు గురవుతున్న వేళ ,ఆహ్లాదకర పచ్చని వాతావరణంలో సమయం గడిగపితే మానసిక ప్రశాంతత లభిస్తుందని, అంతేకాకుండా శరీరానికి అవసరమైన ఆక్సిజన్ శాతాలు కూడా పొందవచ్చని జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని నర్సిపురం గ్రామ చెరువు వద్ద జరుగుతున్న సుందరీకరణ ఆధునీకరణ పనులను గురువారం అయినా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమయ్యే విధంగా చెరువులను ఆధునికరణ చేసుకొని వాటి పరిసర ప్రాంతాల్లో మొక్కలు వేసి పచ్చదనాన్ని పెంపొందించాలని అలాగే ఆహ్లాద తర్వాత వాతావరణం లో సమయం గడపడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. పచ్చని మొక్కలతో పాటు విశ్రాంతి తీసుకునేందుకు వృద్ధుల కోసం బల్లలు సిద్ధం చేయాలని అలాగే ప్రతి ఒక్కరూ వ్యాయామం కోసము అవసరమయ్యే వాకింగ్ ట్రాక్కు కూడా చెరువు గట్టుపై ఏర్పాటు చేసుకుంటే అందరికీ ఆరోగ్యం కూడా లభిస్తుందని అన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఐ టి డి ఏ పి ఓ యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ప్రశాంతి, తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో సత్యం తదితరులు ఉన్నారు.

చిన్న సహాయం... పెద్ద అభివృద్ధి

హామీ ఇచ్చా... అమలు చేశా : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం శాశ్వత భవనంలో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించడం ఎంతో ఆనందంగా ఉందని త్వరలోనే భవన నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి వస్తానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ప్రభుత్వ రంగంలో ప్రైవేటు పారిశ్రామిక వ్యక్తులు సి ఎస్ ఆర్ రంగం చేసిన చిన్నపాటి సహాయంతో ఎన్నో అభివృద్ధి పనులు జరగడం పార్వతీపురం నియోజకవర్గ ప్రజల యొక్క అదృష్టమని పేర్కొన్నారు. పెదమరికి గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణం కోసం సి ఎస్ ఆర్ యాజమాన్యం 26 లక్షల రూపాయలు కేటాయించడం ఎంతో శుభ పరిణామం అని, రానున్న రోజుల్లో పారిశుధ్యం, రక్షిత మంచినీటి పథకాల కోసం కూడా తన వంతుగా అనేక ప్రైవేటు వ్యాపారవేత్తలతో మాట్లాడి ప్రత్యేక నిధులు తీసుకువస్తానని వెల్లడించారు. గురువారం అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే పెద్దమరికి గ్రామంలో పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం భవనం మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టామని కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలు గమనించి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. మరింత ముఖ్యంగా వరహాల గడ్డ పై కూడా పూర్తి దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే చెప్పారు రానున్న ఖరీఫ్ నాటికి వరాహాలగడ్డ రూపురేఖలు మారుస్తామని చివరి ఆయకట్టు వరకు కూడా నీరు అందేలా చర్యలు తీసుకుంటామని రైతాంగానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

మీడియా మిత్రుల వైద్య శిబిరంలో నేత్ర పరీక్షలు

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: సమాజానికి నిరంతరం సేవ చేస్తున్న మీడియా ప్రతినిధుల ఆరోగ్య సంరక్షణ పరిరక్షించాలనే ధ్యేయంతో జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి సహకారంతో జిల్లా ఆసుపత్రిలో మీడియా ప్రతినిధుల కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో మెడికల్, సర్జికల్, ఆర్థో, కంటి, డెంటల్, ఈఎన్టి, స్కిన్ చెకప్ తో పాటు ఈసీజీ, అల్ట్రా సౌండ్, ఎక్స్ రే, సీటీ స్కాన్ వంటివి ఉచితంగా చేస్తారని, నిరంతరం ఒత్తిడితో, క్షేత్ర స్థాయిలో పనిచేసే మీడియా ప్రతినిధులందరికీ సమగ్ర ఆరోగ్య పరీక్షలు అందించే దిశగా ఈ శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన విలేకరులు, ఫొటోగ్రాఫర్లు, కెమెరామెన్లు మరియు ఇతర ప్రతినిధులు మరియు వారి కుటుంబ సభ్యులకు కూడా ఈ ప్రత్యేక శిబిరంలో నేత్ర పరీక్షలు జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించినట్లు తెలిపారు. మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరీక్షలు చేయించి, వైద్య నిపుణులతో సలహాలు, సూచనలు పొందాలని, అవసరమైతే ఉచితంగా మందులను తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా. గొర్లి నాగభూషణరావు, ఆసుపత్రి ఆర్ఎంఓ డా. శ్యామల, డా. టి. జగన్మోహన్ రావు, ఇతర వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి : డిఐఈఓ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కురుపాం : ఇంటర్మీడియట్ సిలబస్ సకాలంలో పూర్తి చేసి విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని డిఐఈఓ వై.నాగేశ్వరరావు సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాశాఖఅధికారి వై నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. కళాశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం అర్థ సంవత్సర పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం కుమారస్వామి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో మైదాన ప్రాంతానికి దీటుగా మన్య ప్రాంత అభివృద్ధికి కృషి

- అపరాల సాగుతో అధిక దిగుబడుల సాధనకు రైతులను ప్రోత్సహిస్తాం
- వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నందు

విశాలాంధ్ర-చింతపల్లి : వ్యవసాయ రంగంలో మన్య ప్రాంతాన్ని మైదాన ప్రాంతానికి దీటుగా అభివృద్ధి పరచేందుకు కృషి చేస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బీ ఎస్ నందు అన్నారు. మండలంలోని చిన్నగెడ్డ గ్రామంలో సాగవుతున్న వలిశె పంటలను మండల వ్యవసాయ అధికారి టి మధుసూదన్ ఆధ్వర్యంలో పాడేరు ఏడిఆర్ ఈ ప్రభాకర్ తో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ లో 60 హెక్టార్లలో వరి వేయడం జరిగిందన్నారు. మన్య ప్రాంతంలో ఖరీఫ్ లో సింగిల్ పంటే ఉంటుందన్నారు. రబీ కాలం వచ్చేటప్పటికి పెద్దగా వ్యవసాయం ఏమి ఉండదన్నారు. అటువంటి మన్యంలో ఈ ఏడాది మినుము సాగును ఎక్కువగా పరిచయం చేస్తున్నామన్నారు. అపరాలను ఎక్కువగా పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ ఏడాది ప్రతి మండలంలో 3 ఎకరాలలో ప్రపోజల్ చేసి రైతులకు విత్తనం (సీడ్) అందించడం జరుగుతుందన్నారు. చింతపల్లి ప్రాంతంలో వేరుశనగ ప్రమోట్ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది వేరుశనగ సాగు ఆశాజనకంగా ఉంటే మరుసటి ఏడాది మరింత ఎక్కువగా సీడ్ తెప్పించి ఎక్కువ మంది రైతులకు అందిస్తామని, అదే క్రమంలో అధిక దిగుబడి వస్తే అపరాలను ఈ ఏరియాలో విస్తరింప చేయడానికి ప్లాన్ చేస్తున్నామన్నారు. రాను రాను ఈ ప్రాంతంలో పంటలు సరళిని కూడా మార్చి ఏకపంట కాకుండా ఏడాదిలో రెండు, మూడు పంటలు పండే విధంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. పీ ఎం జుగా, పీఎండిడికేవై అనే పథకాల ద్వారా 90 శాతం రాయితీపై విత్తనాలతో పాటు అన్ని రకాల వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్నామన్నారు. ఎన్ ఎఫ్ ఎస్ ఎం కార్యక్రమం ద్వారా వ్యవసాయ రంగంలో మన్య ప్రాంతాన్ని కూడా మైదాన ప్రాంతానికి దీటుగా అభివృద్ధి పరచేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. ఇటువంటి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ ఈ సందర్భంగా మినుము విత్తనాలను స్థానిక రైతులకు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిముడు కృష్ణమూర్తి (పండు), తెలుగుదేశం పార్టీ చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, షేక్ ఖాసిం వల్లి, మంగులు, అప్పారావు, వ్యవసాయ శాఖ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గాడి తప్పుతున్న 'పురపాలన'

కలెక్టర్ వచ్చినా అందుబాటులో లేని సిబ్బంది

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక పురపాలక సంఘంలో పరిపాలన గాడి తప్పుతోందని చెప్పక తప్పదు.జిల్లా ప్రధాన కేంద్రంలో గ్రేడ్ వన్ స్థాయి హోదాలో ఉన్న మున్సిపాలిటీలో పరిపాలన పడకేసే పరిస్థితి ఏర్పడుతుంది. ఒకవైపు పాలకవర్గములో విభేదాలు,రెండోవైపు ఎఫ్ఏసి, ఇన్చార్జి అధికారుల పరిపాలనలో మున్సిపాలిటీ పరిస్థితి ఒక అడుగు ముందుకు... పది అడుగులు వెనక్కు... వేసే దుస్థితి నెలకొంది. కనీసం గ్రూప్ టూ స్థాయి అధికారి ఈ మున్సిపాలిటీకి కమిషనర్ గా లేకపోవడమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు.ఈ మున్సిపాలిటీలో జె. రామప్పలనాయుడు(గ్రూప్ 2) కమిషనర్ గా విధులు నిర్వహించి ఎన్నికల సమయంలో బదిలీ అయిన తర్వాత కె. శ్రీనివాస్ డిప్యూటేషన్ పై ఆరు నెలల కాలం కమిషనర్ గా విధులు నిర్వహించారు.వీరికాలంలో పూర్తి స్థాయిలో కాక పోయినా మున్సిపాలిటీ లో కొంతమేర అభివృద్ధి జరిగిందని చెప్పవచ్చు.అనంతరం వచ్చిన "కమి"షనర్లు పాలక వర్గంలోని విభేదాలను దృష్టిలో పెట్టుకొని విభాగ అధికారులను పక్కనపెట్టి కొంతమంది సచివాలయ కార్యదర్శులతో అనధికార కట్టడాలకు,అక్రమ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తూ కాసులు కూడబెట్టుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది.ఇది ఇలా ఉండగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి గురువారం పిజిఆర్ఎస్ వినతుల విషయమై ఆకస్మికంగా మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన సమయానికి మున్సిపల్ కమిషనర్‌తో పాటు పరిపాలన, రెవెన్యూ, పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగ అధికారులు ఎవరూ కార్యాలయంలో అందుబాటులో లేని పరిస్థితి జిల్లా కలెక్టర్‌కు ఎదురయింది. మున్సిపల్ సిబ్బంది ఎవరూ సమయపాలన పాటించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.ప్రధానంగా మహిళా ఉద్యోగులు ప్రతిరోజు 11 నుంచి 12 గంటల మధ్యలో కార్యాలయంలో విధులకు హాజరవుతున్నారన్న విషయం సహచర సిబ్బంది నోట వినటం చూస్తే ఈ మున్సిపాలిటీలో పరిపాలన ఏవిధంగా గాడి తప్పుతుందో ఇట్టే అర్థమవుతుంది. ఆ సమయంలో కలెక్టర్ కార్యాలయంలో ఉన్నా. కమిషనర్ శ్రీనివాసరాజు జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన సమయంలో కొన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఫైళ్లను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు ఆయా విభాగ అధికారులతో కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడం జరిగిందని అంతకుమునుపే పట్టణంలోని పలు పార్కులను కలెక్టర్ పర్యవేక్షించడం జరిగిందని అనంతరం కలెక్టర్ కార్యాలయంకి వెళ్లడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జె.శ్రీనివాసరాజు తెలిపారు. సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

విశాలాంధ్ర పేజి : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
శుక్రవారం 21, నవంబరు 2025

రెండో రోజుకొనసాగిన శిక్షణా కార్యక్రమం

విశాలాంధ్ర- సీతానగరం:సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లోని థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ పై రెండో రోజు గురువారం నాడు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తెలిపారు.స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వెలుగు వీఓఏ లు మరియు ఎస్ హెచ్ జి మహిళలకు రిసోర్స్ పర్సన్లు శశిభూషణ్,సంతోష్ ల ఆధ్వర్యంలో ఈశిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛరథం త్వరలో మన మండలానికి కేటాయిస్తారని,ప్రజలు వారి దగ్గర నిల్వ ఉంచిన ప్లాస్టిక్, ఇనుము, అల్యూమినియం, కాగితపు వ్యర్థాలు ఇచ్చి తమకు నచ్చిన నిత్యావసర సరుకులు తీసుకోవచ్చని తెలిపారు. శిక్షణా కార్యక్రమంను డివిజనల్ పంచాయతీ అధికారి నాగభూషణరావు సందర్శించి ఆయన శిక్షణ ఉద్దేశ్యాన్ని వివరించారు.ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర గూర్చి వివరించారు ఈకార్యక్రమములో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

శక్తి టీమ్ డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్.పి ఎస్వీ మాధవ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం, శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్, ఎ.ఎస్.పి మనీషా వంగలరెడ్డి సూచనల మేరకు శక్తి టీమ్ డ్రోన్ కెమెరాలను వినియోగించి కళాశాలలు, ప్రజా ప్రదేశాలు మరియు గుర్తించబడిన గంజాయి హాట్‌స్పాట్ ప్రాంతాల్లో గురువారం పర్యవేక్షణ నిర్వహించారు. అనుమానాస్పద కదలికలు మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడంతో పాటు, విద్యార్థులు మరియు ప్రజల భద్రతను నిర్ధారించడానికి డ్రోన్ కెమెరాల ద్వారా రియల్‌టైమ్ మానిటరింగ్ చేపట్టబడింది. పార్వతీపురం పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్డులో గల విజ్ డం ఇంగ్లీష్ మీడియం స్కూల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పోక్సో చట్టాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డ్రగ్స్ 1972, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈగిల్ మరియు బాల్య వివాహం 1098, డయల్ 112 సేవలపై మహిళల రక్షణ చట్టం, ఆన్ లైన్ మోసాలు తగు జాగ్రత్తలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ గర్ల్స్ హై స్కూల్‌లో డ్రోన్ కెమెరాల సహాయంతో పర్యవేక్షణ (సర్వైలెన్స్) నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులకు 'శక్తి యాప్' పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపద సమయంలో మహిళలు మరియు బాలికలు మొబైల్‌లో ఉన్న శక్తి యాప్ ద్వారా ఒకే క్లిక్‌తో తమ స్థానం మరియు వివరాలను పోలీసులకు చేరవేయడం ద్వారా తక్షణ సహాయం పొందగలరని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్వీయ రక్షణ, భద్రతపై చైతన్యం కల్పించారు. జనశక్తి కాలనీ ప్రాంతంలో గుర్తించిన గంజాయి హాట్ స్పాట్ ప్రాంతాలపై డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించారు. రియల్‌టైమ్‌లో సందేహాస్పద కార్యకలాపాలను గుర్తించి, ప్రజా భద్రతను చేయడానికి ఈ డ్రోన్ పర్యవేక్షణను ఉపయోగించారు. అమరావతి లేఔట్‌లో పిక్నిక్ సందర్భంగా భద్రత కోసం మరియు ప్రజల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ నిర్వహించారు. రియల్‌టైమ్ మానిటరింగ్ ద్వారా సందేహాస్పద చలనాలను గుర్తించి, ప్రజా భద్రతకు డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించారు. రియల్‌టైమ్ మానిటరింగ్ ద్వారా సందేహాస్పద గుమికూడింపులను గుర్తించి, అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించారు. పట్టణంలోని బెలగాం పార్క్‌లో ప్రజల కదలికలను పర్యవేక్షించి భద్రత కోసం శక్తి బృందం డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ నిర్వహించారు. రియల్‌టైమ్ మానిటరింగ్ ద్వారా సందేహాస్పద చలనాలను గుర్తించి, శాంతిభద్రతలను డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించారు. అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రజల కదలికలను పర్యవేక్షించి భద్రతను మెరుగుపరచడానికి శక్తి బృందం డ్రోన్ కెమెరా పర్యవేక్షణ చేపట్టింది. రియల్‌టైమ్ మానిటరింగ్ ద్వారా సందేహాస్పద చర్యలను గుర్తించి, శాంతిభద్రతలను డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం 1 ఇంచార్జ్ మరియు ఎఎస్ఐ లెంక శ్రీనివాసరావు (1154), హెడ్ కానిస్టేబుల్ యు. గురుమూర్తి, మహిళా కానిస్టేబుళ్లు రామలక్ష్మి, నిర్మల, పద్మ, శక్తి టీం 1, 2 పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- వి. ఆర్. పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా ఈనెల24వ తేదీన చింతూరులో నిర్వహించే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని రేకపల్లి సెంటర్ లో అమరవీరుల స్థూపం వద్ద గురువారం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు పార్టీ జెండా ను ఆవిష్కరణ చేసి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీరామ గిరి గ్రామంలోని జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు జండా ఆవిష్కరించారు. చొక్కానపల్లి, ముద్దుల గూడెం, జీడిగుప్ప, గ్రామాల్లో నాయకులు జెండా ఆవిష్కరణ జరిగింది. చొక్కానపల్లి గ్రామం శాఖ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు మాట్లాడుతూ మన మన్యంలో ఎక్కడ చూసినా ఆదివాసీ ప్రజలపై అంతులేని దోపిడీ, వెట్టి చాకిరీ, మేకలపుల్లరి మొదలైన దందాలు, పోలీసులు, ఫారెస్టు, రెవెన్యూలాంటి ప్రభుత్వ శాఖలు కూడా ఊర్ల మీద పడి లూటీలు చేసేవారని. తునికాకు అనేక అటవీ ఉత్పత్తులను సేకరిస్తే కాంట్రాక్టర్లు దోపిడీ చేసేవారన్నారు సంతల్లో ఇక చెప్పనక్కర్లేదు. స్కూల్స్, హాస్పిటల్స్, అంగన్వాడీ సెంటర్లు, త్రాగునీరు, రోడ్లు, కరెంటు లాంటి సదుపాయాలు ఎక్కడా ఉండేవి కావని. సాగులో ఉన్న భూములకు పట్టాలు ఉండేవి. కావనీ. మన ఎర్రజెండాతో ఆనాటి మన పెద్దలైన అమరవీరులు వచ్చారు. అన్ని దోపిడీ రూపాలపై సమ్మెలు, తిరుగుబాటు చేయించారనీ. మహిళలను మోసం చేస్తూ, లైంగిక దోపిడీలకు పాల్పడేవారిపై ప్రజాసంఘాలు ప్రజలను చైతన్యం చేశాయి అని అన్నారు ఈనెల 24వ తేదీన చింతూరులో జరిగే అమరవీరుల సంస్మరణ సభను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని, ఎంపీటీసీ పూనం.ప్రదీప్‌కుమార్‌పంకు.సత్తిబాబుపోడియం.శ్రీరామ్మూర్తి, తోడం రాజు, కొండారెడ్డి, సీరపు.తాతబాబు, కమ్మ చిచ్చు సత్యనారాయణ, గొంది ధారయ్య, గుండు పూడి లక్ష్మణరావు, ఖాదర్,ఆత్మకూర్‌కాంతారావునేరిపోయినరాజు,వీర్ల.నాగేశ్వరం రావు,నాలారపు.ప్రకాష్‌రావు,జంగం.మాధవరావు,ప్రజానాట్యమండలినాయకులు సుబ్బారావు, జంగం.మోహన్ రావు, దారోగి.బాబురావు. కల్లి.గణేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల్ని పట్టించుకోని ప్రభుత్వం

ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి ఆగ్రహం

విశాలాంధ్ర-రంపచోడవరం : గిరిజన ప్రాంతాల్లో విద్యను భుజాన వేసుకొని పదిహేనేళ్లుగా చెమటోడ్చి పనిచేస్తున్న కాంట్రాక్ట్ గురుకుల ఉపాధ్యాయులను ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రంపచోడవరం డివిజన్ కార్యదర్శి కే. శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. రంపచోడవరం గురుకుల పాఠశాల వద్ద శుక్రవారం ఆయన మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో 1118 మంది కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, అల్లూరి జిల్లాలో చింతూరు, రంపచోడవరం, పాడేరు, అరకు కేంద్రాల్లో సుమారు 400 మంది ఉపాధ్యాయులు పదిహేనేళ్లుగా విద్యా అందిస్తున్నప్పటికీ, ప్రభుత్వం వారినకి ఉద్యోగ భద్రత లేకుండా అనిశ్చితిలోకి నెట్టేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మెగా డీ ఎస్సి ద్వారా కొత్త నియామకాలు చేస్తూ, ఇప్పటికే పనిచేస్తున్న ఉపాధ్యాయుల భవిష్యత్తును పూర్తిగా పట్టించుకోకుండా రెండు నెలలుగా జీతాలు కూడా విడుదల చేయకపోవడం దారుణమని విమర్శించారు. "ఈ కుటుంబాలకు ప్రభుత్వం భరోసా ఇవ్వడానికైనా సిద్ధంగా ఉందా?అని ఆయన ప్రశ్నించారు. అలాగే గిరిజన గురుకులాలు-ఆశ్రమ పాఠశాలల్లో వైద్య సదుపాయాలు పూర్తిగా నిర్లక్ష్యవ్యవహారంగా ఉన్నాయని ,వసతి గృహాలలో ఏ ఎన్ ఎమ్ నియామకాలు ఖాళీగా వున్నా సిబ్బంది లేక పోవటం వలన విద్యార్థులు చిన్న అనారోగ్యాలకే ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల వసతిగృహాల్లో విద్యార్థులు తినే ఆహారం విషపూరితం కారణంగా 29 మంది విద్యార్థులు ఆస్పత్రిపాలు అయినా, ప్రభుత్వం చేసిన పర్యవేక్షణలో కనీస బాధ్యత కనిపించలేదని శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. గిరిజన విద్యార్థులపై ఈ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది" అని ఆయన ఆరోపించారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు మెనూ అమలు, మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా విఫలమైనట్టు ఆరోపించిన ఏ ఎస్ ఎఫ్ ఐ నాయకుడు శ్రీనివాస్ ఇలాంటి నిర్లక్ష్యానికి త్వరలో పెద్ద స్థాయిలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

ఈ నారీ అవగాహన కార్యక్రమంలో ఎంపీపీ లోబోరి

మన డబ్బులు - మన లెక్కలు ప్రాజెక్టు

విశాలాంధ్ర -జి మాడుగుల: జి మాడుగుల మండల కేంద్రంలో మన డబ్బులు మన లెక్కలు ప్రాజెక్టులో భాగంగా వెలుగు ఆఫీస్ నుండి జీప్ స్టాండ్ వద్ద వెలుగు ఏపీఎం ఎస్ భద్రరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెలుగు ఆఫీస్ లో సమావేశం నిర్వహించి మన డబ్బులు మన లెక్కలు యాప్ పై ఈ నారీ లకు ఈఎంటీలు నాగలక్ష్మి ,మేరీ అవగాహన కల్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల ఎంపీపీ లంబోరు అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు దూర దృష్టితో ఆలోచించి మహిళలకు సమాజంలో ప్రత్యేకమైన స్థానం ఉండాలని వెలుగు, డోక్రా సంఘాలు ఏర్పాటు చేసి స్త్రీలను ఒక శక్తిగా గుర్తించేరని ఆయన తెలిపారు. ఏ ప్రభుత్వం అందించలేని రుణాలు, కూటమి ప్రభుత్వం ద్వారా అందుతున్నాయని, గిరిజన ప్రాంతంలో రుణాలు తీసుకొని, సకాలంలో చెల్లించి, ఆర్థికంగా ఎదగాలని ఆయన తెలిపారు. అలాగే జీవో నెంబర్ 3 రద్దు చేయడం వల్ల గిరిజన నిరుద్యోగులు ఎక్కువయ్యారని, లోన్ తీసుకొని సకాలంలో చెల్లించే వారిని గుర్తించి నిరుద్యోగ యువతకు లోన్ ఇవ్వాలని తెలిపారు. మత్స్యరాస నారాయణరాజుమాట్లాడుతూగిరిజన ప్రాంతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేకమైన జీవోలు తీసుకువచ్చి గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం,100% ఉద్యోగాలు గిరిజనులకు వచ్చేలాగా కృషి చేశారని, గిరిజన పక్షపాతిగా ఉంటూ గిరిజనులకు మేలు చేసే ఈ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన తెలియజేశారు. సమావేశం అనంతరం వెలుగు సిబ్బంది ఎంపీపీ గారికి దుస్సలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొటారి.చిన్న కొండబాబు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, కె. కాంతమ్మ , వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

టైఫాయిడ్ నివారణకు షెరిన్ సంస్థ సేవలు

విశాలాంధ్ర- రాజవొమ్మంగి:రాజవొమ్మంగి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సిబ్బంది ఎంపీడీవో యాదిగిరిశ్వరరావు కలిసి ఏజెన్సీ ప్రాంతంలో వారు చేసే సేవల గురించి వివరించారు,మన్యంలో ఎక్కువ శాతం ప్రజలు మలేరియా టైఫాయిడ్ బారిన పడుతున్నారని వాటి నివారణ కొరకు సెరీన్ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రజలకు అవగాహన కలిగిస్తూ టైఫాయిడ్ రాకుండా టీకా వేయటం జరుగుతుందని తెలిపారు, ఎంపీడీవో మాట్లాడుతూ వైద్యం పట్ల షెరీన్ సంస్థ వారు పూర్తి అవగాహన కలిగి ఉన్నారని,వారికి ప్రజా ప్రతినిధులు సర్పంచులు ప్రజలు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు,రాజవొమ్మంగి మెడికల్ ఆఫీసర్ సుష్మ మాట్లాడుతూ షెరీన్ సంస్థ వారు ఎప్పుడు మెడికల్ క్యాంపు నిర్వహించిన మా ఆశ వర్కర్లు,ఏ ఎన్ ఎమ్ లు అందుబాటులో ఉంటారని తెలిపారు,ఈ కార్యక్రమంలో రంపచోడవరం డివిజన్ బోర్డు మెంబర్ సభ్యులు నరసింహ రెడ్డి,రాజవొమ్మంగి,అడ్డతీగల సూపర్ వైజర్ రాజు బాబు,మండల కోఆర్డినేటర్ ఎస్ శోభన్ బాబు,ఫీల్డ్ ఆఫీసర్ సింహాచలం, నరేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు, యుక్త వయసు గర్భాల నియంత్రణకు సమిష్టి కృషి అవసరం

తాజంగి సర్పంచ్ మహేశ్వరి

విశాలాంధ్ర - చింతపల్లి : బాల్యవివాహాలు, యుక్త వయసు గర్భాలు బాలికలు అనారోగ్య సమస్యల బారిన పడుతుండడం ప్రస్తుత సమాజంలో ఆందోళన కలిగిస్తున్న విషయమని వాటిని నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉందని తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి అన్నారు. ఆ పంచాయతీ కేంద్రంలోని బీటలైన్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఆ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు, యుక్త వయసు గర్భాల వలన బాలికలు అనారోగ్య సమస్యల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఇటువంటి వాటిని అన్ని శాఖల అధికారులతో సహా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగుల సమన్వయంతో నియంత్రించ వలసిన అవసరం ఉందన్నారు. అనంతరం తాజంగి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పడాల్ దాస్ మాట్లాడుతూ బాల్యవివాహాలు, యుక్త వయసు గర్భాల వలన గర్భిణీలకే గాక పుట్టే శిశువుకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం లేకపోలేదన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నన్సీ వలన బాలికలకు కలిగే అనర్థాలు, అనారోగ్య సమస్యలు గురించి, అదే విధంగా బాల్యవివాహాలు నివారించడానికి అన్ని శాఖల సమన్వయంతో తీసుకోవాల్సిన పరస్పర చర్యలు గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్కూల్ అసిస్టెంట్ గుంజిబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సౌజన్య, జయభారతి, మహిళా సంరక్షణ అధికారిని హిమబిందు, ఏఎన్ఎంలు ఆర్.నాగమని, కె. సత్యవతి, వివో ఏ సభ్యురాలు ఎస్. సావిత్రి, అంగన్వాడి కార్యకర్తలు నీలిమ, జానకమ్మ, గౌరీ, భవాని, రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు చెల్లయమ్మ, రాజమ్మ, సుమిత్ర, అధిక సంఖ్యలో కిషోర బాలికలు వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యాధి లక్షణాలు గుర్తించే లక్ష్యంగా సర్వేలు చేపట్టాలి

ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్/బెలగాం : వ్యాధి లక్షణాలు గుర్తించేందుకే ఆరోగ్య సర్వేలు అని జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. గురువారం మండలంలోని బాలగుడబ హెల్త్&వెల్నెస్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆరోగ్య తనిఖీలు, సర్వేల రికార్డులు, ఆన్లైన్ నమోదు పరిశీలించారు.ఏమేరకువ్యాధిలక్షణాలుగుర్తిస్తున్నారం,చికిత్స,ర్యవేక్షణ వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్.సి.డి సర్వే, ఆర్‌బి.ఎస్.కెస్క్రీనింగ్‌లతీరుపైపరిశీలించారు.అసంక్రమితవ్యాధులు గుర్తించేందుకు ఎన్.సిడి సర్వే అని, రక్తపోటు,మధుమేహం, హృద్రోగ సమస్యలతో పాటు ముఖ్యంగా క్యాన్సర్ లక్షణాలు గుర్తించడంలో ఎక్కువ శ్రద్ధ వహించాలన్నారు. నోటి,రొమ్ము,సర్వైకల్ క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ముందస్తుగా గుర్తించి క్యాన్సర్ ముప్పు నుండి తప్పించే దిశగా కృషి చేయాలన్నారు. ఎన్ఎఫ్.హెచ్ఎస్ సర్వే నిర్దేశించిన లక్ష్యాలను చేరాలన్నారు. అలాగే స్కూల్, అంగన్వాడీ పిల్లల స్క్రీనింగ్ పై ఆరా తీశారు. 4డిలు అయినటువంటి పుట్టుక,ఎదుగుదలలోపాలు,వైకల్యాలు, ఆలస్యాలు, దృష్టి, వినికిడి, సంభాషణ, మానసిక సమస్యలు గుర్తించే లక్ష్యంగా ఆర్.బి.ఎస్.కె స్క్రీనింగ్ జరపాలన్నారు.నిర్దేశించిన లక్ష్యాలు ఏమేరకు చేరుకున్నారు సంబంధిత యాప్‌లలో తనిఖీ చేశారు.గుర్తించిన లక్షణాలను వైద్యాధికారులు వ్యాధి నిర్ధారణ చేయాలన్నారు.లెప్రసీ సర్వే జరుగుతున్న తీరుపై తెలుసుకున్నారు.గ్రామంలో సీజనల్ వ్యాదులు ఏమైనా గుర్తించారా, డ్రైడే కార్యక్రమాల అమలుపై ఆరా తీశారు. అనంతరం కేంద్రంలో మందులు లభ్యతపై తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిహెచ్ఓ జగదీష్, ఏఎన్ఎమ్ స్వాతి ముత్యం,ఆశ కార్యకర్తలు, సిహెచ్.డబ్ల్యు లు ఉన్నారు.

రేగళ్లు గ్రామంలో రేకుల షెడ్లలోనే చదువులు

-విద్యార్థులకు సమకూరని సదుపాయాలు
-నాడు-నేడు పేరిట మంజూరై పిల్లర్ల స్థాయిలోనే దర్శనమిస్తున్న పాఠశాల అసంపూర్తి భవన నిర్మాణం
-సదుపాయాలు లేక కూర్చునేందుకు ఇంటి నుంచి కవర్లు తెచ్చుకుంటున్న విద్యార్థులు

విశాలాంధ్ర - చింతపల్లి:-విద్యకు పెద్ద పీట వేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించడం లేదు. దీంతో విద్యార్థులు సదుపాయాల లేమితో సతమతం అవుతున్నారు. బెన్న వరం పంచాయతీ లోని రేగళ్ళ గ్రామంలో నాడు నేడు పేరిట మంజూరైన పాఠశాల భవన నిర్మాణం పిల్లర్ల స్థాయిలోనే అసంపూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తాయి. వర్షాల సమయంలో కారిపోతున్న పాత భవనానికి మరమ్మత్తులు నిర్వహించి అందులోనే తరగతులు నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు, గ్రామస్తులు చెబుతున్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వాలు ప్రకటించుకుంటున్నా, మన్య ప్రాంతంలో కనీసం భవనాలు లేని పాఠశాలలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. అదే క్రమంలో గ్రామంలో ఉన్న పాఠశాలలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. రేకుల షెడ్లలో గచ్చులు కాకుండా మట్టితో ఉండడం వలన కూర్చునేందుకు బల్లలు లేక విద్యార్థులు ఇంటి నుంచి సిమెంట్ కవర్లు తెచ్చుకుని వాటిపై కూర్చుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రేగళ్లు గ్రామంలో పిల్లర్ల స్థాయిలో అసంపూర్తిగా నిలిచిన భవన నిర్మాణాన్ని త్వరితగతిని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా బాలల హక్కుల దినోత్సవం కార్యక్రమం



విశాలాంధ్ర - అనంతగిరి: మండలం చిలకలగెడ్డ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో బాలల హక్కుల దినోత్సవ కార్యక్రమం పాఠశాల సహోపాధ్యాయులు నరాజి. మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిల్లో.నోకుల్, మల్లేశ్వరరావు శ్రీదేవి మాట్లాడుతూ... 18 సంవత్సరాలు నిండని వారంతా బాలలే. బాలల, పోషణ, సమగ్రాభివృద్ధి తల్లిదండ్రుల కనీస బాధ్యత. బాలల హక్కులు, బాధ్యతలను ఐక్యరాజ్యసమితి 1989 లో ప్రతిపాదించింది. ఇవి ప్రపంచంలోని బాలల, యువకుల హక్కులు భారత ప్రభుత్వం ఈ పత్రాన్ని 1992లో ఆమోదించింది. 1) స్వేచ్ఛతో కూడిన భావవ్యక్తీకరణ హక్కు 2) హామీ దూషణల నుంచి రక్షణ 3) సురక్షిత సౌకర్యవంతమైన గృహాలు 3) నాణ్యమైన విద్య పొందడం 5) అర్హతలను పెంపొందించుకోవడం 6) వారసత్వం విశ్వాసాల మీద గర్వంగా ఉండుట 7) హింస లేకుండా జీవించడం 8) పొరపాట్లు చేయడం, సరిదిద్దుకునే అవకాశాన్ని పొందే 9) ఆరోగ్య పరిరక్షణ, కనీస ఆరోగ్యం, తాగునీరు అందరికీ లభించడం 10) ఆర్థిక దోపిడి నుంచి రక్షణ మొదలు హక్కులను బాల, బాలికలు వర్తిస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు జమితి లక్ష్మణమ్మ, పట్టాసి వనిత మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

యాదవోలు గ్రామంలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయండి

- ఐటీడీఏ పీవో కి గ్రామస్తులు తీర్మానించుకున్న స్థలాలు గురించివినతి పత్రం అందజేత

విశాలాంధ్ర- వి ఆర్ పురం: మండలంలోని రాజుపేట గ్రామపంచాయతీ పరిధిలోని రాజపేట కాలనీ గ్రామస్తులు గ్రామంలోని నాయకులు, గ్రామ పెద్దలు, , పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత కాలనీ స్థలాల కేటాయింపులో భాగంగా రాజుపేట కాలనీ గ్రామస్తులందరూ కలిసి తీర్మానించుకొని ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం,యాదవోలు గ్రామమును నిర్వాసిత పునరావాస నివాస కేంద్రంగా నిర్ణయించుకోవడం జరిగింది. ఆ విషయమై ఐటీడీఏ చింతూరు ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాలను మర్యాదపూర్వకంగా కలిసి పోలవరం ఇంటి స్థలాలు యాదవోలు గ్రామంలో ఇప్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముంజపు రాము, వడ్డానపు సత్యనారాయణ రేవు సింహాచలం, పెట్టరాజు, వడ్డాణపు చిన రాజారావు, ముత్యాల భాను,కడుపు రాజారావు,బాగుల పోసి, కడుపు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మాజీ ఉపముఖ్యమంత్రి పరామర్శ

విశాలాంధ్ర- జియ్యమ్మ వలస: మండలంలోని వనజ గ్రామానికి చెందిన వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మీనక కరువయ్య గత కొంతకాలంగా దయాలసిస్ తో చికిత్స పొందుతూ గత సోమవారం మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి గురువారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించిన ఆమె మృతుని భార్య ప్రమీలకు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని చెప్పారు. కాగా మృతుడు కరువయ్య కు ముగ్గురు పిల్లలు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ కోట సురేష్ నాయుడు, బలగ వెంకటరమణ, లోలుగు నారాయణ రావు పాపారావు,మురళి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ అనీమియా" వ్యాధితో సచివాలయం ఉద్యోగి మృతి

విశాలాంధ్ర -జీకే వీధి: మండలంలోని గూడెం కొత్త వీధి పంచాయతీ కొత్త గూడెం గ్రామనికి చెందిన కంకిపాటి అరుణకుమారి 28 సంవత్సరాల సచివాలయ ఉద్యోగిని చింతపల్లి మండలం చౌడుపల్లి సచివాలయం 2 లో వెటర్నరీ అసిస్టెంట్ గా సేవలందిస్తు సికిల్ సెల్ అనీమియా బారినపడి మృతిచెందారు.కొద్ది నెలలుగా అరుణకుమారి సికిల్ సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలించేలోపే స్వగృహంలోనే మృతిచెందినట్లు వివరించారు. అరుణకుమారి మరణం తెలుసుకున్న పశుసంవర్ధక శాఖ సిబ్బంది మృతురాలి కుటుంబానికి అన్ని విధాల సహాయం అందిస్తామని తెలిపారు.అకాల మరణం తో కుటుంబసభ్యులు,గ్రామస్తులు తీవ్రదిగ్రాంతికి గురయ్యారు. కుటుంబపోషణ కోసం ఉద్యోగంలో చేరి కుటుంబాన్ని సరిచేసేలోపే ఆమెను అనంతలోకాలకు తీసుకెళ్లడం పలువురి ని కలిసి వేసింది, ఆమె పార్థివ దేహాన్ని చూస్తూ పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని చెందారు.

సెప్టిక్ ట్యాంకును వేరే ప్రాంతంలో నిర్మించాలి

విశాలాంధ్ర -సీలేరుజీకేవీధి: మండలం సీలేరు గురుకుల పాఠశాలలో మెగా కంపెనీ వారు నిర్మిస్తున్న మరుగుదొడ్ల సెప్టింగ్ ట్యాంక్‌ను వేరే ప్రాంతంలో నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బుచ్చిబాబు, ఉపాధ్యాయ సిబ్బంది స్థానిక జెన్‌కో ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. సీలేరు బాలుర గురుకుల పాఠశాల ఉన్న ప్రాంతం అంతా ఏపీ జెన్‌కోకి చెందింది. సీలేరు జలవిద్యుత్ కేంద్రం విద్యుత్ కేంద్రం నిర్మాణ సమయంలో ప్రస్తుతం గురుకుల పాఠశాల ఉన్న స్థలంలో టీఆర్సీ క్యాంపు పేరుతో కెనాల్ పనులు చేయించే ఇంజనీర్లు, ఇతర సిబ్బంది కోసం నివాసాలను అప్పటి ఏపీఎస్ఈబీ నిర్మించారు. జలవిద్యుత్ కేంద్రం పనులు అయిపోయిన తర్వాత టీఆర్సి క్యాంపు ఖాళీగా ఉండటంతో 1976లో ఆ ప్రాంతాన్ని గురుకుల పాఠశాలకు ఏపీఎస్ఈబీ అధికార్లు కేటాయించారు. ప్రస్తుతం సీలేరులో కొత్తగా మంజూరు చేసిన 1350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు పనులను దక్కించుకున్న మెగా కంపెనీకి అవసరమైన కార్యాలయాలు, ఇంజనీర్లు, సిబ్బంది నివాసం ఉండేందుకు అవసరమైన వాటి కోసం గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న కొంత ప్రదేశాన్ని మెగా కంపెనీకి జెన్‌కో అధికార్లు కేటాయించారు. ఈ మేరకు మెగా కంపెనీ వారు ఇళ్లతో పాటు మరుగుదొడ్లకు అవసరమైన సెప్టిట్ ట్యాంక్‌ను నిర్మిస్తున్నారు. ఈ సెప్టిక్ ట్యాంక్ పాఠశాలలోని వినాయకుని ఆలయంకు సమీపంలో ఉండటంతో పాటు విద్యార్థులు మంచినీటికి వినియోగించే బోరు దగ్గర్లో ఉండటం వలన తాగునీరు కలుషితమై విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశం ఉన్నందున వేరే చోటుకు ఈ సెప్టిక్ ట్యాంకును మార్చాలని కోరారు. ఫొటోరైటప్:

నేటితో కార్తీకమాసం ముగింపు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని శివాలయాలన్నీ శివన్నామస్మరణతో గురువారంనాడు కిటకిటలాడాయి. ఓం నమఃశివాయనమః, హరహర మహాదేవ... శంభోశంకర అంటూ భక్తులు వేకువజామునుండే ఆలయాలవద్దకు చేరుకుని భక్తిశ్రద్ధలతో శివుడుకి పూజలను నిర్వహించారు. కార్తీకమాసం చివరి కావడంతోఅమావాస్య నాడు నదీస్నానాలు చేయడంతోపాటు నదుల్లో అరటిడొప్పలలో దీపాలు విడిచిపెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. సీతానగరంలోని శ్రీసువర్ణముఖేశ్వర స్వామిఆలయంతోపాటు కాసాపేట, లచ్చయ్యపేట, గుచ్చిమి, మరిపివలస, నిడగల్లు, బూర్జ, గాదెల వలస, జానుమల్లువలస,తామరఖండి, గెడ్డలుప్పి, కృష్ణరాయపురం, సుమిత్రాపురం గ్రామాల్లోని శివాలయాలన్నీ శివన్నామస్మరణతో కిటకిటలాడాయి. కార్తీకమాసం ముగింపుతరువాత (అమావాస్య తరువాతరోజు) నేడు వచ్చే పోలిపాడ్యమి లేదా పోలిస్వర్గం చాలా కీలకమైనది. శుక్రవారం పోలిపాడ్యమి నాడు నదీస్నానంచేసి ఉపవాసం ఉండి పూజలుచేసి, పోలీకథని చదివి ఉపవాసం చెల్లించితే కార్తీకమాసం మొత్తం చేసినట్లేనని అర్చకులు,పెద్దలు చెబుతున్నారు. భక్తులు నేడు కార్తీక వనమహోత్సవ కార్యక్రమాలను నిర్వహించడం, అన్న సంతర్పణ కార్యక్రమాన్ని చేపట్టడం, అంతా ఒకదగ్గరఉండి పోలిపాడ్యమి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పార్కులను మరింత అందంగా తీర్చిదిద్దాలి

కలెక్టర్ డా. ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర -పార్వతీపురం : పట్టణంలోని పార్కులను మరింత అందంగా తీర్చిదిద్ది, ప్రజలకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. ప్రభాకర్ రెడ్డి మునిసిపల్ అధికారులను ఆదేశించారు. నర్సిపురం చెరువు, చర్చివీధితో పాటు పలు ప్రాంతాల్లోని పార్కులను కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరవాసులకు శుభ్రమైన, పచ్చని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా పార్కులు ఉండాలని అన్నారు. నగరంలోని అన్ని పార్కులు మరింత అందంగా కనిపించాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. కొత్తరకాల పూల మొక్కలు, నీడనిచ్చే చెట్లను వేసేలా ప్రణాళికలు చేయాలని అన్నారు. పార్కుల్లో వాకింగ్ ట్రాక్‌లు, బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు. పిల్లల ఆట వస్తువులు ఉండాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి, మునిసిపల్ కమిషనర్ జి. శ్రీనివాసరాజు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పచ్చ దనం-పరిశుభ్రతపై గ్రామైఖ్య సంఘాలకు శిక్షణ

విశాలాంధ్ర-కురుపాం : పచ్చ దనం-పరిశుభ్రత పై గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు, వెలుగు సిబ్బందికి గురువారంశిక్షణ కార్యక్రమం ఎంపిడిఓ జె.ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లు, పంచాయతీ కార్యదర్శిలకు పచ్చధనం-పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నిబంధనలు వివరించారు.గ్రామాల్లో పచ్చధనం-పరిశుభ్రత పై ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేసి పటిష్టంగా అమలు చేయాలని కోరారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే లక్ష్యం

- టిడిపి పార్టీ బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తా..!
- కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలు
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి
- గ్రామ గ్రామాన ఇంటింటా టిడిపి జెండా ఎగరాలి
- టిడిపి ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య

ఎటపాక : నాలుగు దశాబ్దాల టిడిపి పార్టీకి మూల స్తంభాలు కార్యకర్తలే అంటూ వారి సేవలను పార్టీ ఎన్నటికీ మరువదని , కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా , టిడిపి పార్టీ బలోపేతమే ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తామని ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజహితం కోసం పనిచేసేది టిడిపి పార్టీ అని , కార్యకర్తల సంక్షేమాన్ని కోరేది టిడిపి ఒక్కటేనని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టిడిపికి ఉందన్నారు. కార్యకర్తల సంక్షేమానికి టిడిపి ఎప్పుడు పెద్దపీట వేస్తుందన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా నారా లోకేష్ బాబు బాధ్యతలు చేపట్టాక వారికి విద్య , ఉద్యోగ , వైద్య సహాయం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయోగపడుతుందన్నారు. ఎటపాక మండల పరిధిలోని గన్నవరం గ్రామానికి చెందిన తన తండ్రి , దివంగత నాయకులు బొల్లా నరసింహారావు ప్రస్థానం నుండి టిడిపిలో నేటి వరకు తాము కార్యకర్తగా , నాయకునిగా కొనసాగుతున్నామని పేర్కొన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా కుట్రలు పన్నిన టిడిపి పార్టీలో కష్టించి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఇటీవల నిరూపితమైందన్నారు. దానికి ఉదాహరణగా ఎటపాక మండల నాయకులు , గ్రామాల్లోని కార్యకర్తలు అంతా కలిసి మండల అధ్యక్షులుగా తనను ఎన్నుకోవడమేనని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని కొనియాడారు. ప్రజల శ్రేయస్సు , వారి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తుందని నాయకులు బొల్లా పుల్లయ్య తెలిపారు. అన్న స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ద్వారా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో సుపరిపాలన అందిస్తున్న టిడిపి అధినేత , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువనేత లోకేష్ బాబు , రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మండల పార్టీ శ్రేణులు అంతా కలిసికట్టుగా ఎటువంటి అరమరికలు , విభేదాలు లేకుండా పార్టీని బలోపేతం చేసేందుకు ముందుకు సాగాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు , ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు , తల్లికి వందనం , స్త్రీశక్తి మహిళల ఉచితబస్సు పథకం , అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ వంటి సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని తెలిపారు. ఈ పథకాలను వివరిస్తూ గ్రామ గ్రామాన తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆ దిశగా నాయకులను , కార్యకర్తలను కలుపుకొని సంయుక్తంగా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించనున్నట్లు తెలిపారు. రానున్న సంస్థాగత ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కష్టపడిన వారి శ్రమకు తగిన ఫలితం ఉంటుందని టిడిపి శ్రేణులు గుర్తించాలన్నారు. మండలంలోని 21 పంచాయతీల పరిధిలోని టిడిపి నాయకులు , కార్యకర్తలను ఏకం చేస్తూ త్వరలో ఎటపాక మండల కేంద్రంలో పెద్ద ఎత్తున సభ నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య మీడియాకు తెలిపారు.

అసంపూర్ణంగ దర్శనమిస్తున్న కాఫీ పల్పింగ్ కేంద్రం

నిధులు విడుదల చేసి నిర్మాణం పూర్తి చేయండి

జీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు, రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్

విశాలాంధ్ర-జిమాడుగుల : 2022లో సుమారుగా 3.5 కోట్లతో కాఫీ పిల్పింగ్ యార్డ్ నిర్మాణాలు మొదలపెట్టారు, జీకె.వీధి, చింతపల్లి, జి.మాడుగులలో నిర్మాణాలు చేపట్టగా చింతపల్లి మాత్రమే పుర్తయి మిగిలిన రెండు అర్థాంతరంగా నిలిచిపోయి దీనిపై స్థానికనాయకులు గానీ అధికారులు గానీ అందుకు పట్టించుకోవటం లేదు. వెంటనే నిధులు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేయాలి. తద్వారా స్థానిక రైతులకు మేలు కలుగుతుంది. కొంతమంది యువతకు ఉపాధి దొరుకుతుంది. కావునా ఐటీడీఏ పీఓ, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని తక్షణమే పూర్తి చేయాలి. ఎటువంటి చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుచేసి గిరిజన యువతకు ఉపాధి చూపి వలసలను అరికట్టాలని అన్నారు. గిరిజన ప్రాంతంలో ఐటీడీఏ ద్వారా అనేక ఉపాధి మార్గాలు ఉన్నప్పటికి అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ ఎలాంటి పరిశ్రమలమీద బాధ్యత వహించకపోవడ మైదానప్రాంతంలో ఎం వల్ల ఎంతోమంది మైదానప్రాంతంలో, చేపల చెరువుల్లో, ఎటుకాబట్టిలో వీ వీడ ద కంపెనీల్లో వెళ్లి విగత తా జీవులుగా తిరిగి వస్తున్నారని ఆ వేదన వెళ్లం చేసారు,అనేకసంఘటనలు తరుచుగా జరుగుచున్నా ప్రజా ప్రతినిధులకు జాలిలేకపోవడం విడ్డూరమన్నారు. పార్టీలకు డబ్బుకొట్టేయడం ఎప్పటిక నాయకులు పార్టీలకు అతీతంగా ఐక్యమత్యంతో పనిచేస్తే అభివృద్ధి, ప్రజలకు మేలుజరుగుతుందని కోరారు. కోలకణి కామేశ్వరరావు కొర్ర సముయేలు, పాల్గొన్నారు.

దొరికిన ద్విచక్ర వాహనం దొంగ

వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి

విశాలాంధ్ర-పాలకొండ : ఇటీవల పాలకొండ పట్టణంలో ద్విచక్ర వాహనాలను పలు ప్రాంతాల్లో చోరీచేసిన వ్యక్తిని పాలకొండ పోలీసు వారు చాకచక్యంతో గురువారం పట్టుకున్నారు ఈ ఘటన వివరాలను డి.ఎస్.పి ఎం రాంబాబు వివరాలను విలేకరుల ముందు వివరించారు తోట ప్రసాదు అనే వ్యక్తి చెడు వ్యసనాలకు బానిసై అక్రమార్జనకు అలవాటు పడ్డాడు మోటారు సైకిల్లను దొంగిలిస్తూ జలసాల కోసం ఖర్చు పెట్టేవాడని డిఎస్పి వివరించారు పాలకొండ జలుమూరు స్టేషన్ పరిధిలో ఐదు ద్విచక్ర వాహనాలను ఈ నిందితుడే చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు పాలకొండ పట్టణ పరిధి ఎన్కేరాజపురం జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మోటారు సైకిల్ పై వస్తున్న ప్రసాద్ వాహనాన్ని ఆపి తనిఖీలు చేయడంతో దొంగ గుట్టురట్టు అయింది పోలీసులు తమ అదుపులోనికి తీసుకుని విచారణ చేపట్టగా పాలకొండలో నాలుగు ద్విచక్ర వాహనాలను జలుమూరులో ఒకటి దొంగిలించినట్లు అంగీకరించాడు ఈ ఐదు వాహనాలను పాలకొండ మండల పరిధి వెలగవాడ గ్రామ సమీపాన తుప్పలలో దాచి ఉంచిన విషయాన్ని పోలీసులకు తెలిపాడు మధ్యవర్తుల సమక్షంలో ఆ వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు డి.ఎస్.పి తెలిపారు ఈ కేసులో దర్యాప్తు చేసిన రాజేషు రమేష్ సాహూలకు నగద ప్రోత్సాహకాన్ని అందజేశారు సిఐ ఏ ప్రసాదు సబ్ నిస్పెక్టర్లు ప్రయోగా మూర్తి హేమలత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సమిష్టి సహకారంతో సంపూర్ణ పారిశుధ్యం : ఎంపీడీవో

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : గ్రామస్థాయిలో ప్రజల సహకారంతో స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘ సభ్యులు, అధికార యంత్రాంగం సమిష్టి కృషితో సంపూర్ణ పారిశుధ్యన్నే సాధించగలమని, వ్యర్థాలను సేకరించి వాటి నుంచి సంపద సృష్టించుకోవాలని ఎంపీడీవో సత్యం సూచించారు. పారిశుధ్య మెరుపు కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలు పై అవగాహన కల్పిస్తూ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం జరిగింది. గురువారం జరిగిన ఈ శిక్షణను ఉద్దేశించి ఎంపిడిఓ మాట్లాడుతూ అపరిశుభ్రత మూలంగానే రోగాలు ప్రభలే అవకాశం ఉందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి వారిలో అవగాహన చైతన్యం తీసుకురావాలన్నారు. గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలను పారబోయకుండా, చెత్త సేకరణ సిబ్బందికి సహకరించి వాటిని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలకు తరలించాలని ఈ ప్రక్రియలో పంచాయతీ కార్యదర్శులకు ఆయా గ్రామ మహిళా సంఘ సభ్యులు వివోఏలు స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు. అలాగే మురికి నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కాలువల్లో వ్యర్థాలు వేయడం మూలంగా కూడికలు ఏర్పడి దుర్వాసనతో పాటు దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందన్నారు. నీటి కాలుష్యం కాకుండా మహిళలు జాగ్రత్తలు పడాలని చేతి బోర్లు వద్ద బట్టలు ఉతకడం ఇతర కార్యక్రమాలు చేయడం మంచిది కాదని సూచించారు. ఈ శిక్షణకు డిప్యూటీ ఎంపీడీవో పాపారావు తో పాటు పంచాయతీ కార్యదర్శి జగన్, పంచాయతీ కార్యదర్శులు, వివో ఎస్ లు, హాజరయ్యారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుదాం : ఎంపీడీవో ఏ.రమేష్

విశాలాంధ్ర-కొమరాడ : మండలంలో ప్రతి గ్రామపంచాయతీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు వెలుగు ఈవో ఏలు డ్వాక్రా సంఘాల సభ్యులతో రెండు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు రెండో రోజు శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఏ రమేష్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ భాగంలో ప్రతి గ్రామం ప్రతి పంచాయతీ పరిశుభ్రతంగా ఉంచుకోవాలని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలని గ్రామాల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు ఆయన అవగాహన కల్పించారు ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉంటదని అది ఒక బాధ్యతని అందులో భాగంగా నేడు అర్థం గ్రామపంచాయతీలో గ్రామాలు పరిశుభ్రతంగా ఉంచే కార్యక్రమం నిర్వహిస్తున్నామని పరిశుభ్రత పంచాయతీగా కుమ్మరి గుంట గ్రామపంచాయతీ జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ఆదేశాల ప్రకారం ఎంపిక చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎం రాధాకృష్ణ శిక్షణాధికారి భీమయ్య పంచాయతీ కార్యదర్శి నాగరాజు సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక మండల సమస్యలు పరిష్కరించండి

- టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్ప ఐటిడిఏ పిఓకి వినతి

విశాలాంధ్ర-ఎటపాక : మండల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్వ శ్రీనివాస్ నేతృత్వంలో తెలుగు తమ్ముళ్ళు గురువారం చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ముప్వ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎటపాక మండల కేంద్రంలో , రాజుపేటలో ఉన్న విద్యుత్ సమస్యలైన నూతన విద్యుత్తు నియంత్రికలు , విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పిచుకలపాడు పంచాయతీలోని వీరాపురం గ్రామంలోని కుంజా పెద్ద శ్రీరాములు ఇంటి నుండి కన్నాయిగూడెం ఆర్ అండ్ బి రహదారి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని , వరదల సమయంలో ప్రజా సౌకర్యార్థం ఉపయోగకరంగా ఉన్న మేడువాయి , రాజుపేట మీదుగా కొత్తూరు నారాయణపురం వరకు వున్న రహదారి పూర్తిగా పాడైపోయిందని , వెంటనే నిర్మాణం చేపట్టాలని పిఓను కోరినట్లు తెలిపారు. ఐటిడిఏ పిఓని కలిసిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు , సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , మాజీ జెడ్పీటీసీ గోడేటి రవికుమార్ , పసుపులేటి రాంబాబు , తదితరులు ఉన్నారు.

రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌ని కలిసిన గంగవరం మండల బిజెపి నాయకులు

విశాలాంధ్ర-గంగవరం : రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సొళ్ల బొజ్జి రెడ్డి ని బుధవారం రాజమహేంద్రవరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. గంగవరం మండలంలో వివిధ సమస్యలపై అభివృద్ధి కోసం చర్చించడం అయినది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు పుట్టపల్లి చిన్న నీలాలమ్మ, జిల్లా ఎస్టి మోర్చా కార్యదర్శి కుంజం వెంకటేశ్వర్లు దొర, బీజేవైఎం మండల బీజేవైఎం అధ్యక్షులు కుంజం రమేష్ దొర తదితరులు పాల్గొన్నారు.

సిమెంటు రహదారులు, మురుగు కాలువల ఏర్పాటుతోనే గ్రామాల్లో పరిశుభ్రత

తాజంగి సర్పంచ్ మహేశ్వరి

విశాలాంధ్ర-చింతపల్లి : సిమెంటు రహదారులు, మురుగు కాలువల ఏర్పాటుతోనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరీ అన్నారు. తాజంగి పంచాయతీ కేంద్రంలోని లకేపుట్ వీధిలో గురువారం సిమెంటు రహదారిని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ లో 14 -15.ఆర్థిక సంఘము నిధులతో రాజేంద్రపురం, వంతమామిడి, రేగుబయలు, లంబడపల్లి, లకేపుట్, బీటలైన్, పాత తాజంగి వీది లలో సిమెంట్ రహదారి, మురుగు కాలువలు ఏర్పాటు చేయించామని, అదే క్రమంలో బోయపాడు, రామాలయం వీధి లలో త్రాగునీరు కై పనులు జరుగుతున్నాయని, పంచాయతీ లో ఉన్న 22 గ్రామాలలో ప్రతి గ్రామంలో వీధి దీపాలు వేయటం జరుగుతుందని, మొదటి విడతగా 320బల్బులు తెప్పించడం జరిగిందని, అవి చాలక మరో 200 బల్బులు వాటి సెట్ తెపించడం జరిగిందన్నారు. వీధి దీపాలు లేని గ్రామ వీధి ఎవరైనా ఉంటే తమను సంప్రదించాలన్నారు. త్వరలోనే తాజంగి లో టిక్రవీధి,. పెదగూడ, సిరిగాంపుట్ వీధి లలో సిమెంటు

నాగావళి నదిలో వ్యక్తి గల్లంతు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం మండలం బియ్యల వలస గ్రామానికి చెందిన ముండంగి అన్నపు రాయుడు సం(65) గురువారం గల్లంతైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తేఅన్నపు రాయుడు పార్వతీపురం పశువుల సంతకు వెళ్లి పశువులు కొనుగోలు చేసి స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో ఉన్నాడు. ఈ క్రమంలో కల్లికోట, దలయపేట గ్రామాల మధ్యుగా ప్రవహించే నాగావళి నదిని దాటుతుండగా వరద ప్రవాహానికి కొట్టుకుపోయి అదృశ్యమైనట్లు బంధువులు తెలిపారు.

క్వారీల వద్ద ఎటువంటి అక్రమ తవ్వకాలు జరగలేదు

తహశీల్దార్ కె. ప్రసన్న కుమార్

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని చినంకలం, ఇప్పలవలస, దయానిధిపురం, వెన్నెల బుచ్చంపేట గ్రామ పరిధిలో ఎటువంటి గ్రావెల్ అక్రమతవ్వకాలు జరగలేదని సీతానగరం తహశీల్దార్ కె.ప్రసన్న కుమార్ తెలిపారు. గనులు, భూగర్భవనరుల శాఖ సిబ్బంది సంబంధిత గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ చేయగా, గ్రామంలో జరుగుతున్న ఇంటి నిర్మాణం నిమిత్తం అక్రమంగా తవ్వుతున్న గ్రావెల్ ట్రాక్టర్లను స్వాధీనంచేసుకొని అపరాధ రుసుము విధించారన్నారు. ఇప్పలవలస గ్రామ పరిధిలో గల కొండల్లో ఎటువంటి అక్రమ గ్రావెల్ తరలించకుండా తగు చర్య తీసుకుంటున్నామని, ఇప్పలవలస, నిడగల్లు రెవెన్యూ పరిధిలో ప్రభుత్వం వారిచే అనుమతించిన క్వారీలలో మైనింగ్ కి సంబంధించిన పనులు మాత్రమే జరుగుతున్నాయని వివరించారు. దయానిధిపురం, చినంకలం, వెన్నెల బుచ్చంపేట గ్రామాలలో ఎక్కడ అక్రమ తవ్వకాలు జరగలేదని తెలిపారు. క్వారీల వద్ద ఎటువంటి అక్రమ త్రవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఏపీ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌ను సత్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ట్ కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ ను పార్వతీపురం నియోజకవర్గ శాసనసభ్యులు బోనెల విజయచంద్ర గురువారం మర్యాదపూర్వం కలుసుకున్నారు. ముందుగా నర్సిపురం వద్ద ఎమ్మెల్యే ఘనంగా స్వాగతం పలికారు. చైర్మన్ కు పూలమాలవేసి స్వాగతం పలికారు. అనంతరం పార్వతీపురం పట్టణం లో గల బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మించిన ప్యాలెస్ లో కమిషన్ చైర్మన్ ను ఎమ్మెల్యే విజయ్ చంద్ర మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మొదటిసారిగా మన్యం జిల్లాకు విచ్చేసిన కె ఎస్ జవహర్ ను ఎమ్మెల్యే విజయచంద్ర శాలువా కప్పి, పుష్పగుచ్చం అందించి ఘనంగా సత్కరించారు.

ముగిసిన 58వ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20వరకు ఘనంగా నిర్వహించామని కళాశాల లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు తామరకండి గణేశ్ కుమార్ తెలిపారు. మొదటిరోజు శుక్రవారంనాడు భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాలను, పలురకాల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు.గురువారం ముగింపు కార్యక్రమం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం వలన ఎంతోమంది ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాలలో వైస్ ప్రిన్సిపాల్ & ఐక్యూఏసి కో ఆర్డినేటర్ బలగ శాంతకుమారి, సీనియర్ లెక్చరర్ కె.రోజా, అధ్యాపకులు ఎస్ సత్యనారాయణ, కొత్తాడ శంకరరావు, వైకుంఠరావు,ఎం ఎల్లంనాయుడు, గుప్తా, కె శ్రీనివాసరావు, శంకరరావు, పల్గునరావు, ఎన్ వెంకటరమణ, బి. తిరుపతిరావు, ఎం రమేష్, ఎం సౌజన్య, ఉమామల్లేశ్వరి, గౌరీశంకర్రావు, టి కిషోర్ కుమార్, నరేంద్ర, జగదీశ్వరరావు, హేమసుందర రావు, డాక్టర్ శంకరరావు, గణేశ్ కుమార్, మాధవనాయుడు, వాసు, నవీన్ కుమార్లు, లైబ్రరీ సహాయకురాలు కమల నాన్ టీచింగ్ స్టాఫ్, కళాశాలవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చింతూరు : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్. కె రత్న మాణిక్యం మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా తీర్చిదిద్దిన దేశాల్లో ఆర్థిక వ్యవస్థ,యువత, విద్యార్థులు పురోభివృద్ధి బాటలో పయనిస్తున్నారన్నారు. కాలానుగుణంగా గ్రంథాలయాలను తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తొలుత గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులులర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చింతూరు శాఖాగ్రంథాలయాధికారి ఎం. గోవిందరాజులు గ్రంథాలయాల ప్రాముఖ్యత పుస్తక పఠన ఆవశ్యకతను తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. శేఖర్ మాట్లాడుతూ కళాశాల గ్రంథాలయంలో డిగ్రీ పాఠ్య పుస్తకాలతో పాటు వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్థశాస్త్ర విభాగాధిపతి జి.వెంకటరావు మాట్లాడుతూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, కష్టంగా కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. అనంతరం గ్రంథాలయాల ఆవశ్యకత, పుస్తక పఠనంపై ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య అతిథి ఎం. గోవిందరాజులును అధ్యాపకులు, విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన, పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేశారు. కళాశాల గ్రంథాలయ ఇన్చార్జ్ బి. సంగం నాయుడు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్. వై. పద్మ, కె. శైలజ, ఎం.నాగమోహనరావు, జి.సాయికుమార్, బి. శ్రీనివాసరావు, ఆర్. మౌనిక, ఎన్.ఆనంద్, కె.ఎల్ ప్రసన్నకుమారి, కె. కీర్తి, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

గంగవరం : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు గంగవరం శాఖా గ్రంథాలయం నందు నిర్వహించడం జరిగింది.14-11-2025 నుంచి 20-11-2025 వరకు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాలలో వివిధ పోటీలో నిర్వహించడం జరిగింది . ఈ పోటీలలో గెలుపొందిన వారికి గురువారం గంగవరం సర్పంచ్ కె. అక్కమ్మ మరియు బాలికల పాఠశాల ఉపాధ్యాయులు యస్. గంగాభవాని సిహెచ్ . రాజ్యలక్ష్మి బాలుర పాఠశాల ఉపాధ్యాయులు పి. గంగాధర్ రావు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా విజేతలకు ప్రశంస పత్రాలు మరియు షీల్స్ అందించడం జరిగింది. మరియు తమ పిల్లల్ని ప్రోత్సహించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సీడ్స్ అందించడం జరిగింది. పాఠకులకు, విద్యార్థినీ,విద్యార్థులకు స్నాక్స్ అందించి, గ్రంథాలయ అధికారి గారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

కూనవరం : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం కూనవరం గ్రంథాలయంలో లైబ్రరీయన్ గోవిందరాజులు అధ్యక్షతన ఘనంగా ముగిశాయి. పాఠశాల విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి చేతుల మీదుగా పిల్లలకు నోట్ పుస్తకాలు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ కమిటీ చైర్మన్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంకటస్వామి, చెరుకూరి సుబ్బారావు గ్రామ పెద్దలు గ్రంథాలయ విశిష్టతను వివరించారు. పుస్తక పఠనం మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు నాగరాజు సూదిపాక శీను, ఎచ్చు రాము. ఉపాధ్యాయులు భవాని, తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట : శాఖా గ్రంథాలయం, 58 వ జాతీయ

గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈరోజు చివరి రోజు ముగింపు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.సీతంపేట మండల విద్యాశాఖాధికారి ముడిదాన ఆనందరావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు, యువత గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం అలవర్చుకొని సద్వినియోగపరచుకోవాలని అన్నారు. పిల్లలు పంచతంత్రం ,భగవద్గీత, వింగ్స్ ఆఫ్ ఫైర్ లాంటి పుస్తకాలు లైబ్రరీలో పుస్తకాలు చదవాలి. అని పెద్ద బాలశిక్ష రామాయణం .స్టోరీ కాకుండా ఫిక్షన్ మరియు నాన్ఫిక్షన్ కథలు చదవాలని అవి చదివితే విజ్ఞానం పెరుగుతుంది అని అలా మనకు పుస్తకాలు చదవడం అలవాటుగా మారుతుందని రచయితలు విషయాన్ని వాళ్ళు పుస్తకాల్లో వారి జీవితాల్లో జరిగిన కొన్ని మంచి విషయాలు చెబుతారు అందులో కొన్ని తప్పులు విడిచి పెట్టి వారితో పాటు మన జీవించినట్లే ఆ తప్పులు మనం చేయకుండా మనకు ఏమి అయితే సపోర్ట్ చేస్తాయో అవి మనం గ్రహించుకోవాలి. ఇవే కాకుండా ఒక ప్రదేశం కోసం రాసిన పుస్తకం చదివి మంచి విషయం గ్రహించుకోవచ్చు అని ఓ పుస్తకం చదివిన తర్వాత దాని నుంచి మనం ఏమి నేర్చుకున్నాము అతి ముఖ్యం అని, ప్రధానమంత్రి రాష్ట్రపతులు పెద్దపెద్ద వాళ్లు మనకు తరగతి పుస్తకాలే కాకుండా మిగతా పుస్తకాలు చదవమని చెబుతారు.అలాగే ప్రధాన ఉపాధ్యాయుడు వెంకట రావు మాట్లాడుతూ యోజన మ్యాగజైన్ పత్రిక చదవాలని ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుస్తుంది అని కొత్త విషయాలను ఎలా ఎదుర్కోవాలో తెలుస్తాయి అని తెలిపారు. పదో తరగతి పిల్లలకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. తర్వాత విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. వ్యాస రచన పోటీలో మొదటి బహుమతి వి. లక్ష్మీ ప్రణీత,9వ తరగతి, కేజీబీవీ స్కూల్, రెండవ బహుమతి టి. జ్యోతిర్మయి, 10వ తరగతి, గవర్నమెంట్ హై స్కూల్, మూడవ బహుమతి జి. అలేఖ్య, 10 వ తరగతి, గవర్నమెంట్ హై స్కూల్, డ్రాయింగ్ పోటీలులో ఎస్. కావ్య 10 వ తరగతి గవర్నమెంట్ హై స్కూల్, రెండవ బహుమతి ఎస్. శ్రావ్య 8వ తరగతి, కేజీబీవీ స్కూల్, మూడవ బహుమతి %దీ%.మౌనిక 10 వ తరగతి గవర్నమెంట్ హై స్కూల్. ముగ్గుల పోటీలు మొదటి బహుమతి ఎస్. అలకనందన, 9వ తరగతి, కేజీబీవీ స్కూల్, రెండవ బహుమతి ఎస్. సన్నీ గ్రేస్ గవర్నమెంట్ హై స్కూల్, మూడవ బహుమతి బి. బాలచంద్రిక, 8వ తరగతి కేజీబీవీ స్కూల్ బహుమతిలు ప్రధానం చేశారు. రిటైర్ గ్రంథాలయ అధికారి పి. శ్రీరాములుని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వి.వెంకట రావు,స్కూల్ అసిస్టెంట్లు ఎం.శివకుమార్,అభిమన్యు ,ఎన్. వెంకట రత్నం,ఏ .గౌరీ శంకర్ మరియు స్కూల్ పిల్లలు మరియు స్థానిక గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు, సహాయకుడు రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు జిల్లాలో షెడ్యూల్డ్ కులాల కమీషన్‌పర్యటన

విశాలాంధ్ర-పార్వతీపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమీషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ ఆధ్వర్యంలో కమిటీ ఈ నెల 21వ తేది శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నదని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 11గంటల వరకు ఐటిడిఎ కమ్యూనిటీ హాల్ నందు షెడ్యుల్డ్ కుల సంఘాల ప్రతినిధులను కలుస్తారు. అదేవిధంగా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తారు. మధ్యాహ్నం 2.30గంటల నుండి సా.5.00 గంటల వరకు జిల్లా అధికారులతో కలక్టరేట్ మీటింగు హాల్ నందు సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. జిల్లా ప్రజలు, సంఘ నాయకులు, ప్రతినిధులు, అధికారులు గమనించాలని జిల్లా కలెక్టర్ తెలియజేసారు.

నిర్వాసితుల దీక్షకు నాయకుల మద్దతు

విశాలాంధ్ర -దేవీపట్నం :న్యాయమైన తమ డిమాండులకు పరిస్కారం కోరుతూ పోలవరం నిర్వాసితులైన దేవీపట్నం, పూడిపల్లి గ్రామాల ప్రజలు చేస్తున్న దీక్ష రెండో రోజుకు చేరింది. ఏ కుటుంబాన్ని పలకరించినా వారి కష్టాలు హృదయాన్ని తాకు తున్నాయి. గ్రామాన్ని ఖాళీ చేసేటప్పుడు కళ్ళ బొల్లి మాటలు చెప్పిన అధికారులు ఇప్పుడు ఎక్కడ అని ప్రశ్నిస్తున్న తీరు వర్ణాతీతం. పరిహారం కింద ఇచ్చిన పాకేజీ ఐదు సంవత్సరాలు అద్దె ఇళ్ళకే సరిపోయాయని పోనీ ఇళ్ల నిర్మాణమైన పూర్తి చేశారా అంటే అదీ సరిగ్గా లేదని కట్టకుండానే కాలనీ అంతా ఏదైతే గోదావరిని తప్పించుకుని ఇక్కడకు వచ్చామో ఇటీవల కురిసిన వర్షాలు పూర్వపు దేవీపట్నం లో ఏటా గోదావరి వరదలను మరొకసారి చవి చూసినట్లు అయిందని నిర్వాసితులు వాపోతున్నారు. భూమికి భూమి అన్నారు. నాణ్యమైన ఇళ్ళు అన్నారు. మెరుగైన పునరావాసం అందరు మేచ్చే మౌలిక సదుపాయాలు అంటూ అధికారులు అర చేతులో స్వర్గాన్ని చూపించి ఇదేమిటయ్య అడిగిందేనుకు అందుబాటులో లేని పరిస్థితి. తమ భూములు సారవంతమైనవి నాన్యమైనవి అటువంటి వాటిని స్వచ్ఛమైన గాలిని వదలి ఇక్కడ చేరామని అయినా తమకు పునరావాసం కూడా పూర్తి కానీ పరిస్థితి అని వాపోతున్నారు. ప్రస్తుతం న్యాయమైన తమ డిమాండ్ లకు ప్రతి ఒక్కరూ మద్దతు పలుకుతున్నారు. ఎంతో మంది అధికారులు మారారు. తమ గోడు విన్పించుకొనే వారు ఎవ్వరిని వాపోతున్నారు.